నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం మార్చి 03, 2025 www.navatelangana.com

నిరుపేద కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నూతనకల్ మండలం గుండ్లసింగారం గ్రామానికి చెందిన సలీమా నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలను పంపిణీ చేశారు.వివరాలలోకి వెళ్తే సలీమా క్షణికావేశంలో ఒంటికి నిప్పంటించుకోవడం వల్ల మంచానికే పరిమితమైంది.ఆమె కూతురు రిజ్వానా తల్లికి సపర్యలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటుంది.దీంతో జీవనాధారం లేక పూట గడవడం ఇబ్బందిగా ఉందని తెలుసుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆ కుటుంబానికి నాలుగు నెలలకు సరిపడు బియ్యం, నిత్యావసరాలతో పాటు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, గుండు విక్రమ్ పాల్గొన్నారు.

శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2న రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని ఆదేశించిన మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్‌ఓ, నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మోతిలాల్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టమాటా రైతులు విలవిల...!

- కుప్పలుగా పోసిన టమాటాలు
- పశువులకు మేతగా టమాటాలు వేస్తున్న రైతు
- మార్కెట్లో కిలోకు 02 రూపాయలు కూడా పలకని వైనం
- కూలీల ఖర్చు కూడా రావడం లేదని ఆందోళన
- పొలంలోనే వదిలేస్తున్న రైతులు

నవతెలంగాణ-పెద్దవూర



టమాటకు మార్కెట్లో గిట్టుబాటు ధర పలకకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది కిలో ధర రూ.100 పలికిన టమాటకు ప్రస్తుతం కిలో రూ.05 కూడా పలకడం లేదని వాపోతున్నారు. దీంతో ఆరుగాలం కష్టించి టమాటాను పండించిన రైతులు పొలాల్లోనే వదిలేస్తున్నారు. పంట చేతికొచ్చాక మార్కెట్‌కు తరలించినా.. గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేందుకు వ్యాపారస్తులు, ప్రజలు ముందుకు రాకపోవడంతో పశువులకు మేతగా వేస్తున్నారు. గతేడాది టమాట ధరను దృష్టిలో పెట్టుకుని ఈసారి మార్కెట్‌లో మంచి ధర ఉంటుందని గుర్రంపూడ్ మండలంలోని ఎర్రెడ్ల గూడెం,మొసంగి, వదిరెడ్డి గూడెం, చేపూరు.తిరుమల గిరి సాగర్ మండలం లోని జానారెడ్డి కాలనీ, చింతల పాలెం, నెల్లికల్, తిరుమల గిరి,పెద్దవూర మండలంలోని కొత్తలూరు, ఉట్లపల్లి, బోనూతలలో దాదాపు, 800 ఎకరాలలో టమాట సాగు చేశారు. ఎకరాకు సుమారు రూ.40 వేల పెట్టుబడి పెట్టి టమాట పంట సాగు చేసినట్లు రైతులు పేర్కొంటున్నారు. కాగా, ఆగస్టు, సెప్టెంబర్ అక్టోబర్, నెలలో మార్కెట్‌లో కిలో టమాట ధర రూ.50 నుంచి రూ.80 పలికింది. కార్తీక మాసంలో పెళ్లిళ్ల సీజన్‌లోటమాటకు మంచి డిమాండ్ ఉంటుందని రైతులు భావించారు. కానీ, తీరా పంట చేతికొచ్చి మార్కెట్‌కు తరలిస్తే గత వారంరోజుల నుంచి కిలోకు రూ. 02 కూడ పలకకపోవడంతో పొలం నుంచి పంట తెంపడానికయ్యే కూలీ డబ్బులు కూడా రావని పంటను తెంపకుండా పొలాల్లోనే వదిలేస్తున్నారు. మార్కెట్‌కు తరలించినా ఫలితం లేదని కొంతమంది రైతులు పశువులకు మేతగా వేస్తున్నారు. టమాట పంటను సాగు చేస్తే కనీసం విత్తనాల డబ్బులు కూడా రాలేదని గుర్రంపూడ్ మండలం యర్రెడ్లగూడెం రైతు ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి, సాగర్ తిరుమలగిరి మండలం జాటావత్ నరేందర్ టమాట రైతులు వాపోన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా పట్టణంలోని అన్ని వార్డులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి స్థానికంగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ప్రాణాలు కాపాడే విధంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితిలో ప్రాథమిక జీవితాన్నించి మెరుగైన వైద్య సేవలు అదేవిధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్త్రీలకు ప్రత్యేకంగా ఈ క్లినిక్ లో వైద్య సేవలు అందించబడుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు నాయకులు రవి నాయక్ గాదే పద్మ, గుంటోజు వీరాచారి, విష్ణు, భాస్కర్, అచ్చయ్య, లింగమ్మ, జ్ఞానేశ్వరి, రేణుక, సతీష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లాలో ఐద్వా ఆధ్వర్యంలో మండల, పట్టణ కేంద్రాలలో విజయవంతం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు పోలేబోయిన వరలక్ష్మి ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానికంగా పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం చెందుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సు మినహాయించి ఏ ఒక్కటి అమలు కావడం లేదని అన్నారు. ప్రతి మహిళకు 2500 ఇస్తామన్నా మాట ఏమైందని ప్రశ్నించారు? కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అన్నారని అవి నీటి మూటలేనా అని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు మార్చి నెల సర్వేలు రిలే నిరాహార దీక్షలు ధర్నాలు చేయనున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున మహిళలను కదిలిస్తామని తెలిపారు. విద్యా వైద్యం అందించుటలో ప్రభుత్వాలు వెనకబడుతున్నాయని, ప్రభుత్వం దావఖనలలో సరియైన వైద్యం అందడం లేదని తెలియజేశారు. పెరుగుతున్న ధరలు మరొక పక్క నిరుద్యోగం, పనులు లేకపోవడంతో ప్రజలు దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని అన్నారు. పట్టణ కేంద్రాలలో ఉపాధి పనులు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ అభయ హస్తం భూమిలేని ప్రతి ఒక్క కుటుంబానికి ఇవ్వాలని కోరారు. పోరాటాలకు పెద్ద ఎత్తున మహిళలు కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలోఐద్వా జిల్లా నాయకులు అరుణ బీబామ్మ పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్‌లో వేర్లు చేరి నీటి సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పట్టణకేంద్రంలోని బీసీకాలనీలో కొన్ని రోజులుగా కుళాయిల నీరు సరిగా సరఫరా కాకపోతుండడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది పైప్‌లైన్ ఉన్నచోట తవ్వి చూడగా పైపులైన్లలో పెద్దమొత్తంలో చెట్ల యొక్క వేర్లు ఉండడాన్ని గమనించారు.ఆదివారం వెంటనే అట్టి వేర్లను తొలగించి తిరిగి మరమ్మతు చేశామని గ్రామపంచాయతీ ఈవో తెలిపారు.

ప్రారంభమైన రంజాన్ మాసం

నవతెలంగాణ-పెద్దవూర

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదరులకు పలువురు ప్రముఖులు, రాజకీయ నేతలు, విశిష్ట వ్యక్తులకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్ పాండురంగారెడ్డి ఆదివారం శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని ఆరంభించుకుంటుండగా, నియోజకవర్గం రాజకీయ నాయకులు ముస్లిం సోదరులకు తమ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండల మాధవ ఎడవెల్లి గ్రామానికి చెందిన సామ యాదగిరిరెడ్డి కుమారుడు నవీన్‌రెడ్డి రిసెప్షన్‌లో ఆదివారం నార్కట్‌పల్లి మండల మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

వేముల యాదయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 7వవార్డు బాబన్ సాహెబ్‌గూడెంకు చెందిన వేముల యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు కొండ జానయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట సభ్యులు భూపతి వెంకట్ నారాయణగౌడ్, కొండ యాదగిరిగౌడ్, కొండ శ్రీనుగౌడ్, చౌగోని వెంకన్నగౌడ్, మాదగోని వెంకన్నగౌడ్, తండు సైదులుగౌడ్, కొండ లింగయ్యగౌడ్, భూపతి శ్రీనివాస్‌గౌడ్, భూపతి సైదులుగౌడ్, చౌగోని వీరస్వామిగౌడ్, భూపతి సత్యనారాయణగౌడ్, చౌగోని సైదులుగౌడ్ పాల్గొన్నారు.

బూర నర్సయ్య గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-చండూరు



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం బీజేపీ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్, జిల్లా కార్యదర్శులు బుడిగే అశోక్ గౌడ్, చిలువేరు దుర్గయ్య నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహులు ఆయన్ను కలిశారు. శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

టాలెంట్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దామరచర్ల

ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను ఆదివారం దామరచర్ల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు దీరవత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పేపర్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, విద్యార్థులలో ఆందోళన భయం లాంటివి ఉండకుండా ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, ఉపాధ్యాయులు సత్యనారాయణ ,జాన్ పీటర్ శ్రీను ,హనుమంతు, శంకర్ ,ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్ ,శంకర్ ,హుస్సేన్ ,సందీప్ భార్గవ్ రాజేందర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఎలక్ట్రానిక్ బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోనీ పశు వైద్య కేంద్రం నందు హైదరాబాద్ మలక్పేట్ యశోద హాస్పిటల్ వైద్య బృందంచే కొండమల్లేపల్లి మాజీ జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు చేసి 202 మందికి రోగులకు అవసరమాగు మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలకు షుగర్, బిపి, ఈసిజి, టుడి ఈకో, ఆర్థో గైనకాలజిస్ట్ ఆత్మాలజిస్ట్, పలు రకాల పరీక్షలు చేసి రోగులకు అవసరమగు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిగ్ టీవీ దేవరకొండ నియోజకవర్గం రిపోర్టర్ కొమ్మినేని ఆంజనేయులు, వైద్య బృందం మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, క్యాప్ ఇన్చార్జి శ్రీధర్, పదిమంది డాక్టర్ల వైద్య బృందం, మాజీ వార్డు మెంబర్ ఎలిమినేటి సాయి, లింగం, శ్రీను, మురళి, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వజ్రతేజ రైస్ క్లస్టర్‌ను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-హాలియ



అనుముల మండలం హాలియాలోని వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రయివేట్ లిమిటెడ్‌ను నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం సందర్శించారు. వజ్ర తేజ రైస్ క్లస్టర్ ప్రయివేట్ లిమిటెడ్‌లో ఉత్పత్తి అవుతున్న బియ్యం నాణ్యతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఫిలిప్పీన్స్ దేశ ప్రభుత్వ అధికారులు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జె. హరీష్, వజ్రతేజ రైస్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి, హాలియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పేలపూడి బాలకృష్ణ, వజ్రతేజ రైస్ డైరెక్టర్స్ చిట్టిపోలు వేంకటేశ్వర్లు, కుక్కడపు రమేష్, చిట్టిపోలు రంజిత్, కొత్త సుదర్శన్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మేనేజర్ చిత్తనూరి పవన్ కుమార్ , అనుముల మండల ఇంఛార్జి తహశీల్దార్ రఘు, పెద్దవూర డిప్యూటీ తహశీల్దార్ సీఎస్ ముక్తార్ తదితరులు ఉన్నారు.

రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలి



- పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

రైతాంగానికి కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం వర్తింపచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణ, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం 15వ వార్డు చర్లపల్లిలో రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, డివైఎఫ్ఐ తదితర ప్రజాసంఘాల సభ్యత్వం చేర్పింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చిన సందర్భంలో రైతాంగం చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఆ పోరాట సందర్భంలో కనీస మద్దతు ధర చట్టం చేస్తామని పార్లమెంట్‌లో హామీ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం మాట తప్పిందన్నారు.వెంటనే రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు వర్తింపజేసి 200 రోజులు పని దినాలు పెంచి రోజు కూలి 800 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 2500 ఇస్తామన్న హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు పాలాది కార్తీక్, కాసర్ల గౌతమ్‌రెడ్డి, గౌరీదేవి మధుసూదన్, శ్రీనివాస్‌రెడ్డి, లోకేష్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

- టీఆర్‌జీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రా శంకర్ నాయక్

నవతెలంగాణ-హాలియా



రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం హాలియా పట్టణ కేంద్రం గెస్ట్ హౌస్‌లో టీఆర్‌జీఎస్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం టీఆర్‌జీఎస్ నూతన నియోజకవర్గ మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. అనంతరం నూతన కమిటీలను ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ జవహర్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు నినావత్ అశోక్ నాయక్ జిల్లా సహాయ కార్యదర్శి కోర్ర రాజు నాయక్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లాలూ నాయక్, రమావత్ రమేష్ నాయక్ సమక్షంలో టిఆర్జిఎస్ నియోజకవర్గ కోశాధికారిగా సపావత్ పృథ్వీరాజ్ చౌహాన్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా సపావత్ శివకుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సపావత్ గులాబీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు మూడవత్ నరేష్ నాయక్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నినావత్ హాథిరాం నాయక్ సాగర్ నియోజకవర్గ గౌరవ సలహాదారులు జటావత్ రాములు నాయక్, అనుముల మండల అధ్యక్షులు మెగావత్ దేవేందర్ పట్టణ అధ్యక్షులు మూడవత్ అంజి నాయక్ తిరుమలగిరి మండల అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్ నియోజకవర్గ కమిటీ సభ్యులు జటావత్ బద్రు నాయక్ పట్టణ ఉపాధ్యక్షులు లావుడియా రాజేంద్రప్రసాద్ పట్టణ సహకా కార్యదర్శి ఆడావత్ అశోక్ నాయక్ మండల ఉపాధ్యక్షులు జటావత్ నిమ్మ నాయక్ పీఏ పల్లి మండల అధ్యక్షులు రమావత్ ఆంజి, తిరుమలగిరి సహాయ కార్యదర్శి నినావత్ ముని నాయక్‌లను ఎన్నుకోవడం జరిగింది.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి



- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-నాంపల్లి

ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షను నాంపల్లి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించారు. అనంతరం ప్రశ్నాపత్రాలను విడుదల చేసి నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ భవిష్యత్తులో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు, వసతి గృహాలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులకు ఈ ప్రతిభ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు మొదటిసారి కామన్ పరీక్ష రాసేటప్పుడు విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టడం కోసం, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి విద్యార్థులు ఇప్పటివరకు ఎంత చదివారు ఇంకా ఏ విధంగా చదివితే విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుతారని అంచనా వేసి చదువుకోవడం కోసం ఈ పరీక్ష ఉపయోగపడుతుందని అన్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆరు నియోజక వర్గాలలో 26 మండలాలలో జిల్లాస్థాయి టెస్ట్ పరీక్షను సుమారు 4500 విద్యార్థులు పాల్గొని ఈ ప్రతిభా పరీక్షను విజయవంతం చేసిన ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ పదో తరగతి జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రభుత్వ ,ప్రైవేటు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి అని చెప్పేసి ఆశిస్తూ భవిష్యత్తులో రాబోయే పరీక్షల్లో అందరు మంచి మాటలతో పాసై ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సూర్యతేజనాయక్, మోహన్, సంపత్, కళ్యాణ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్

నవతెలంగాణ-క్లాక్‌టవర్



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను నల్లగొండ పట్టణ కేంద్రంలో గౌతమి స్కూల్‌లో విడుదల చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్షుడు. ఆకారపు నరేష్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటివి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచిమాటలతో పాసై ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎస్ఎఫ్ఐ కోరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, నల్లగొండ డివిజన్ అధ్యక్షకార్యదర్శులు ఎంఏ.సైఫ్, మారుపాక కిరణ్ స్పందన, సిరి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ హైస్కూల్‌లో ఫెయిర్‌వెల్ వేడుకలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పట్టణ కేంద్రంలో గల మహాత్మా హైస్కూల్‌లో శనివారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కొప్పు వాణి లింగస్వామిగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఉన్నత చదువులు చదవడం కోసం పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయికి వెళ్లాలంటే ప్రతి విద్యార్థి తన చిన్ననాటి తీపి జ్ఞాపకాలతో గడిపినపాఠశాల స్థాయిని వదిలివెళ్లడం అనివార్యమన్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా తాము చదువుకున్న చిన్ననాటి పాఠశాలను బాల్య మిత్రులను తప్పకుండా గుర్తుంచుకోవాలని ప్రాథమిక స్థాయి నుంచి హైస్కూల్ స్థాయి వరకు బోధించిన ఉపాధ్యాయుల యొక్క సూచనలను తప్పకుండా ఆచరిస్తే జీవితంలో ఉన్నతస్థానాలకు చేరుకుంటారన్నారు. విద్యార్థులు ఆచరణలో పెట్టి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ మార్చి 21 నుండి జరగబోయే వార్షికపరీక్షలకు ప్రణాళికతో 10 జీపీఏ సాధన కోసం కృషి చేస్తున్నామన్నారు. మంచి ఫలితాలతో తల్లిదండ్రులకు గురువులకు పాఠశాలకు పేరు ప్రతిష్ఠలు తేవడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులచే చేయబడిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బురపరిచాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొప్పువాణి లింగస్వామిగౌడ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బింగి శ్రీనివాస్,కట్ట నరసింహ, కల్లూరిజ్యోతి, చిరుమర్తి కల్యాణి, మమత, చంద్రకళ, నాగలక్ష్మి, నిర్మల, ప్రమీల, శాంతి, శ్రీనివాస్, పీఈటి సంతోష ,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-మునుగోడు



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటి సారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మరియు మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటివి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతుందని తెలిపారు.విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబ డాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతో పాస్ అయి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎస్ఎఫ్ఐ లక్ష్యమన్నారు. ప్రభుత్వప్రయివేట్ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే పేద ,మధ్య తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రణాళికాబద్ధంగా చదివితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు భరత్, జిల్లా కమిటీ సభ్యులు నరేష్, గణేష్,సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దు

- మున్సిపల్ కమిషనర్ యాదగిరి



నవతెలంగాణ-తిరుమలగిరి

అనుమతులు లేకుండా మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని మున్సిపల్ కమిషనర్ అన్నారు. దీనికి విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినచో మున్సిపాలిటీ యాక్ట్ 2019 ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా స్థలాలను ఆక్రమణ చేసి రోడ్ల, ప్రభుత్వ స్థలాలపై అక్రమ కట్టడాలు జరిపితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు కావున నిర్మాణాలు చేపట్టదలచిన వారు ముందస్తుగా మున్సిపాలిటీ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో ఈనెల 10 నుండి15 వరకు జరిగే శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కమిటీ చైర్మన్ గూకంటి రాజబాబురెడ్డి మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి ఆహ్వానం అందించారు. 13న జరిగే స్వామివార్ల కళ్యాణ మహోత్సవానికి జగదీశ్ రెడ్డి-సునీత దంపతులు హాజరు కావాలని కోరారు. ఆయన వెంట రాపర్తి మహేష్ కుమార్, డైరెక్టర్లు మంగపండ్ల మల్లికార్జున్, చెరుకుపల్లి బంగారి పెద మల్లయ్య తదితరులు ఉన్నారు.

పంటల మద్దతు ధర, ఉత్పత్తి ఖర్చుల నియంత్రణ చట్టం చేయాలి

- మార్చి5న కలెక్టరేట్ ఎదుట ధర్నా
- సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జునరెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

పంటలకు మద్దతు ధర, ఉత్పత్తి ఖర్చుల నియంత్రణ చట్టం చెయ్యాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 5న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేయం) జిల్లా కన్వీనర్‌లు మల్లు నాగార్జున రెడ్డి, మందారి డేవిడ్ కుమార్, వరికుప్పల వెంకన్నలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మల్లు వెంకట నరసింహ రెడ్డి భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా సమావేశంలో వారు మాట్లాడుతూ మద్దతు ధర నూటికి 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బతుకుతున్నప్పటికీ పాలకులకు మాత్రం రైతులు వ్యవసాయం పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టం పండించిన పంటలను మార్కెట్లో దోచుకునే విధంగా, రైతుల భూములను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి తమ నైజాన్ని తేట తెల్లం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ రైతుల వ్యవసాయానికి ప్రోత్సాహకాలు ప్రకటించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు సబ్సిడీలు మాఫీలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటూ రైతు కుటుంబాలు దిక్కులేని పరిస్థితిలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 52 శాతం మందికి ఉపాధి అవకాశాలు కేవలం వ్యవసాయ రంగంలోని లభిస్తున్నాయని, ఈ స్థితిలో పాలకులు ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం రైతులకు ఆశాజనకమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా తాత్సారం చేస్తూ మోసం చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా అన్నారు. ఆహార భద్రతకు ప్రమాదం ఏర్పడేలా ఎరువుల సబ్సిడీ తగ్గించి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా వ్యవసాయ ఉత్పత్తులను తగ్గించేలా కేంద్రం కుట్ర చేస్తుందని విమర్శించారు. ఇప్పటికే ఆహార సంక్షోభం ఆకలి చావులలో ప్రపంచంలో 105 దేశంగా భారత్ ఉందని ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి కల్పనకు కృషి చేయాల్సిన కేంద్రం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి జాబ్ కార్డులను తగ్గిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్ ను సవరించి వ్యవసాయ రంగానికి కనీసం ఐదు లక్షల 50 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 15శాతం బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో చెప్పినట్లు రైతులకు ఇచ్చిన హామీల అమలుకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి కూలి పెంచాలని కోరారు. రైతులకు వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని కోరారు. ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గ రైతాంగాన్ని కాపాడాలని కోరారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని మార్చి 5న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్‌లు నల్లెడ మాధవరెడ్డి, మట్టిపల్లి సైదులు, దండ వెంకట్ రెడ్డి, కునుకుంట్ల సైదులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై శ్రీపాదరావు నిరంతర పోరాటం



- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజా సమస్యలపై దుద్దిల్ల శ్రీపాదరావు నిరంతరం పోరాడినారని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకల్లో కలెక్టర్ తేజస్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ఉమ్మడి రాష్ట్రం లో శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్‌గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ముఖ్యంగా 1964 నుంచి 1999 వరకు ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డియం మార్కెటింగ్ శర్మ, డిపిఓ నారాయణ రెడ్డి, ఇడి యస్సి కార్పొరేషన్ శ్రీనివాస నాయక్, యస్ సి అభివృద్ధి అధికారి లత, టిఎన్‌జిఒ సెక్రటరి దున్న శ్యామ్, డిటి సాఫుగౌడ్ ,ఎఓ సుదర్శన్ రేడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తీన్మార్ మల్లన్న పై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ తీన్మార్ మల్లన్న పై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు. ఆదివారం తిరుమలగిరి పట్టణంలో జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ ఈరోజు కాంగ్రెస్ అధికారంలో ఉన్నదంటే దానికి కారణము తీన్మార్ మల్లన్న అనే విషయాన్ని గుర్తుచేసుకోవాలని, గత ప్రభుత్వ పాలనపై అనేక రకాలుగా ఆ ప్రభుత్వం పై ప్రశ్నించి, ప్రజా సమస్యలపై గలమెత్తినటువంటి నాయకులు తీన్మార్ మల్లన్న అని అన్నారు. గత ప్రభుత్వం అనేక రకాలుగా వారిపై కేసులు పెట్టిన, కుట్రలు కుతంత్రాలు చేసినా ఏ విధంగా భయపడకుండా ప్రజల కోసమే పనిచేస్తూ, ప్రజల పక్షాన నిలబడినటువంటి నాయకులు తీన్మార్ మల్లన్న అని అన్నారు. తీన్మార్ మల్లన్న ప్రశ్నిస్తున్నటువంటి విధానాన్ని పోరాటాన్ని ధైర్యాన్ని చూసి తెలంగాణ సమాజం వారి వెంట ఉండి వారి మీద నమ్మకంతో కాంగ్రెస్‌ని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. తీన్మార్ మల్లన్న చేసినటువంటి తప్పు ఏందో చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉన్నదని,ఏ రోజు కాంగ్రెస్‌ని తిట్టలేదు, మాటలు అనలేదు. మాట్లాడింది కాంగ్రెస్ చేపట్టినటువంటి సమగ్ర కులగణనలో బీసీల సంఖ్యను తక్కువగా చేసి చూపించడం వల్ల ప్రజలలో కాంగ్రెస్ మీద నమ్మకం పోతుందని చెప్పడం జరిగిందన్నారు. జరిగిన తప్పును సరిదిద్దుకుందామని చెప్పాడే తప్ప పార్టీని ఏ రోజు తక్కువ చేసి మాట్లాడలేదన్నారు. ప్రజలలో నమ్మకం కుదరాలంటే ప్రభుత్వంపై అభిమానం ఉండాలంటే కలగణన రీసర్వే చేసి బీసీల అసలు సంఖ్య చెప్పాలని కోరారు. దానికి ఈరోజు కాంగ్రెస్ క్రమశిక్షణ లైన్ దాటారని చెప్పి వారిని సస్పెండ్ చేయడం యావత్ తెలంగాణ సమాజం జీర్ణించుకోలేక పోతుందన్నారు. తెలంగాణ సమాజంలో పార్టీపై వ్యతిరేకత రాకముందే సస్పెండ్ పై పునర్ పరిశీలించి, ఆలోచన చేసుకొని సస్పెండ్ ను ఎత్తివేయాలని కోరారు. లేకపోతే తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా బీసీ లోని కులాలతో పెద్ద ఎత్తున సభలు, సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యక్రమం ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు వంగరి బ్రహ్మం, చింతకింది మురళి, శీలం ఉపేందర్ గౌడ్, దుస్సా రామ్మూర్తి, చింతకింది సూర్యనారాయణ, గూడూరు వెంకన్న, పులిమామిడి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలను కాపాడాలి

- బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి

నవతెలంగాణ-మునగాల

శ్రీరాంసాగర్ కాల్వకు సరిపడా నీటిని విడుదల చేసి ఎండుతున్న వరి పంటలను కాపాడాలని బీఆర్ఎస్ మండల నాయకులు ఆకు పాముల సింగిల్ విండో చైర్మెన్ వల్లపురెడ్డి రామిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని నేలమర్రి వెంకట్రాపురం నూర్జన్ పేట మొర్సకుంట తండాల్లో పొట్టదశలో వున్న పొలాలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండి పోయిన వరి పైర్లను రైతులు పశువులు మేకలను మే పుతున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీరాం సాగర్ కాల్వను ఎండ బెట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో వున్న సమయంలో కేసీఆర్ కాళేశ్వరం ద్వార కాల్వ చివరి భూముల వరకు నీరందించారని చెప్పారు. పంటలకు నీరివ్వలేని కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికే రైతులు ఎకరానికి 30 వేల రూపా యల పెట్టుబడులు పెట్టి అప్పుల పాలైయ్యారని తెలిపారు. నేలమర్రి, ఈదువాగు తండా, మొర్సకుంట తండా, నూర్జాన్‌పేట, వెంకట్రాపురం గ్రామాల్లో రోజు రోజుకు పంటలు ఎండి పోతున్నాయని గుర్తుచేశారు. తక్షణమే ఇరిగేషన్ అధికా రులు కాల్వకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు.



ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్‌బాబు

నవతెలంగాణ-సూర్యాపేట

ఉచిత వైద్య శిబిరాన్ని సువెన్ ఫార్మ పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు అన్నారు. సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక సువెన్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎక్కువ మంది డయాబెటిస్, బీపీ లాంటి జీవనశైలి వ్యాధులతో ఇబ్బంది పడుతుండటం బాధాకరం అన్నారు. పోషక విలువలు కలిగిన మంచి ఆహారాన్ని నియమాలను వ్యాయామ నియమాలను అవలంబిస్తూ జీవనశైలి వ్యాధులను నివారించుకోవాలన్నారు. వైద్య శిబిరంలో నెలకు సరిపడా మందులను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ గైకనాలజిస్ట్ ఆర్థోపెడిక్ డాక్టర్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ఇన్చార్జి పిఎస్ఎన్ మూర్తి, కార్పొరేట్ ఎఫైర్స్ వరప్రసాద్ రెడ్డి ,హెచ్ఆర్ హెడ్ వెంకట రమణ, పీవీ రమణ, ఎంవి రమణ, డిప్యూటీ మేనేజర్ సైదులు ,క్యాప్షన్ మేనేజర్ జీవన్ నాయక్ , సువేన్ సిబ్బంది పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువలో కంప చెట్లను తొలగించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం



నవతెలంగాణ-నూతనకల్

ఎస్సారెస్పీ కాలువలను పూర్తిగా కంపచెట్లతో అల్లుకొని పోయి అనేక ప్రదేశాలలో మట్టి పూడిపోయాని వెంటనే ఉపాధి హామీ అధికారులు స్పందించి పూడిక మట్టిని, కంప చెట్లను వెంటనే తొలగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో చివరి ఆయకట్టు వరకు వెళ్లే కాలువలను పరిశీలించారు అనేకచోట్ల మట్టితో పూడి పోయి కంపచెట్లు పూర్తిగా కాల్వకు అడ్డుగా అల్లుకొని పోయాయని అన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పనిలో భాగంగా పూడిన మట్టిని కూలీలచే తీయించి కంప చెట్లను తొలగించి ఎస్సారెస్పీ నీటిపారుదల అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఉపాధి హామీ జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీకి సంవత్సరనికి 200 రోజులు ప్రభుత్వం పని కల్పించే విధంగా సిబ్బంది కృషి చేయాలని కోరారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ సంవత్సరం ఒక్కసారి కూడా ఈ కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందకపోవడంతో వందలాది ఎకరాల వరి పొలం ఎండిపోయి రైతులు తీవ్ర నష్టపోయారని అన్నారు రైతులు ఆరు కాలము కష్టపడి పని చేసి ఎకరాకు సుమారు 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పొట్ట దశకు వచ్చేసరికి ఎండిపోవడంతో పశువులను మేపుతున్నారని అన్నారు. పంట ఎండిపోయి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 30 వేల రూపాయలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి పులుసరి వెంకట ముత్యం కమిటీ సభ్యులు భువనగిరి లింగయ్య రవి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పొలాలకు నష్ట పరిహారం అందించాలి



- రైతుల హత్యలు ప్రభుత్వ హత్యలే
- మొగ్గయగూడెంలో ఎండిన వరి పొలాలను పరిశీలించిన గ్రామీణ పేదల సంఘం నాయకులు

నవతెలంగాణ-చివ్వెంల

ఎస్సారెస్పీ కాల్వ ద్వారా నీళ్లు రాక ఎండిపోయిన పొలాలకు తక్షణమే నీటిని విడుదల చేయాలని గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మొగ్గయగూడెంలో కొనకంచి కళమ్మ రైతు పొలాన్ని పరిశీలించారు. గ్రామంలోని కొనకంచి కళమ్మకు చెందిన పది ఎకరాల వరి పొలం నీళ్లు లేక ఎండిపోవడంతో గొర్లు, పశువులు మేస్తున్న ఘటనను చూసి చలించిపోయారు. అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎండిపోతున్న వరి పొలాలకు ఎస్ఆర్ఎస్పి నీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పొలాలకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే అన్నారు. రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి ఎండిపోయిన పొలాలకు ప్రభుత్వం సర్వే చేయించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోత దశకు వచ్చే సమయంలో పంటలకు నీరు లేక చేతికి వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు కాల్వ ద్వారా నీటిని విడుదల చేస్తే కొంతవరకు పంటను కాపాడుకోవచ్చని అన్నారు. అధికారులు సర్వే చేసి ఎండిపోయిన పొలాలకు తక్షణమే సాయం అందించాలని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి భాష్పంగి సునీల్, వాసు, నాయకులు అనంతుల యల్లయ్య, వీరబోయిన వెంకన్న, ఆబిమల్ల వెంకన్న, నారాయణ రెడ్డి, భూక్య వెంకన్న, వెంకట్ రావు, సుమన్, అశోక్, వాల్య, లాలు, ప్రసాద్, చక్రు తదితరులు పాల్గొన్నారు.



జయ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని జయ పాఠశాలలో ఆదివారం సైన్స్‌ఫెయిర్‌ను 'జయ సృష్టి-2025 పేరుతో ఘనంగా నిర్వహించారు. సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులను చేసే డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్వీసి-33,37 నమూనాలు, నానోట్యూబ్ నమూనా ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్డ్ బైరిమోట్ ,ఫుడ్కోర్టు, స్పేసూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెడికల్ క్యాంప్లో తల్లి దండ్రులు తమ పరీక్షలు చేయించుకొని తమ పిల్లల్ని డాక్టర్లుగా చూసి ఎంతో ఆనందించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, సాంఘీక శాస్త్ర, జీవశాస్త్రాలలోని విషయాల అనువర్తనాలను సులువుగా అర్థం అయ్యేలా తమ ప్రయోగాలతో వివరించారు. ఈ సైన్స్ఫెయిర్ లో ముఖ్య అతిథులుగా సూర్యాపేట మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్, సూర్యాపేట సెక్టోరియల్ అధికారి జనార్దన్ లు మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని వారు తెలిపారు. జయ సృష్టిని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను, శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించగలుగుతున్నామని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్లా. పద్మ, బింగి. జ్యోతి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్దన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- తిరుమలగిరి

మండల కేంద్రానికి చెందిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకర జనార్ధన్ జన్మదిన వేడుకలను వారి నివాసంలో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, నాయకులు కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి అంబేద్కర్‌లు పుట్టినరోజు వేడుకలకు హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపి అనంతరం కేక్ కట్ చేయించారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు వారి పుట్టినరోజు వేడుకలకు హాజరై శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాపాక సోమేశ్, హీరూ నాయక్,రాములు నాయక్, కృష్ణ నాయక్, గాదరబోయిన లింగయ్య, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

టాలెంట్ టెస్టులతో సృజనాత్మకత పెంపు

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థుల్లోని సృజనాత్మ శక్తిని వెలికి తీసి ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం స్థానిక సిద్ధార్థ పాఠశాలలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రశ్న పత్రాన్ని కరస్పాండెంట్ హనుమంతరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మలు విడుదల చేశారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 55 సంవత్సరాలుగా అధ్యయనం పోరాటం నినాదంతో అందరికీ విద్యా, ఉపాధి, అవకాశాలకై శాస్త్రీయ విద్యావిధానమే సరైన మార్గం అంటూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్య అందరికీ అందాలని ఉద్యమించడంతో పాటు టాలెంట్ టెస్ట్ లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వార్షిక పరీక్షల ముందు విద్యార్థుల్లో భయాందోళన పోగొట్టడానికి ఇలాంటి ప్రతిభా పరీక్షలు అవసరం అన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడంతో పాటు, వెనుకబడిన విద్యార్థులను అభివృద్ధి పరచడం కోసం తమ కర్తవ్యాన్ని ఎస్ఎఫ్ఐ నేర్వహిస్తుందన్నారు. రానున్న వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి తల్లితండ్రుల కలలను సహకారం చేసి, సమాజంలో తమ బాధ్యతలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వ వార్షిక పరీక్షలు రాయబోతున్న పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు ఎగ్జామ్స్ సెంటర్లలో మౌలిక వసతులు కల్పించి ఎలాంటి సమస్యలు లేకుండా పగడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, జిల్లా కమిటీ సభ్యులు పులుసు శ్రవణ్, నాయకులు దీపక్, శివ, అజయ్, దీప్తి, కావేరి, మమతా, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టు రఘు మృతి బాధాకరం

- నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-కోదాడటౌన్

ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పిఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్థంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు పిడమర్తి గాంధీ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎంఎస్‌పి, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎంజెఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చీమ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, రావి స్నేహలత చౌదరి, తమలపాకుల లక్ష్మీనారాయణ గుడిపాటి కనకయ్య, ఏపూరి సునీల్ రత్నాకర్, మిట్ట గనుపుల మోషయ్య, మల్లెపంగు సూరి, మొలుగూరి సైదులు, కర్ల విజయరావు, ధన మూర్తి, సాయి, కాంపాటి గోపి, మాదాసు రవి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | మార్చి 03, 2025 | www.navatelangana.com

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి శ్రీపాదరావు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు అని కలెక్టర్ హనుమంత రావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకల్లో కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల



పరిష్కారం కోసం నిరంతరం పోరా డుతూ శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్‌గా ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. ముఖ్యంగా 1964 నుంచి 1999 వరకు ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని వివిధశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-వలిగొండ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1999-2000 ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం వలిగొండ శివ సాయి ఫంక్షన్‌హాల్‌లో గురువులతో కలిసి 25 సంవత్సరాల 10వ తరగతి సిల్వర్ జూబ్లీ నిర్వహించారు. కార్యక్రమానికి గురువులు, విద్యార్థులంతా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గంగాపురం సతీష్‌గౌడ్,కాటం కర్ణాకర్,శ్యామ్‌లాల్, వెంకటేష్‌వేముల,స్వాతి, మనీషా కల్పన,విజయశాంతి పాల్గొన్నారు.





బీసీ నేతను సన్మానించిన కురుమ సంఘం నేతలు

నవతెలంగాణ-రాజపేట

రెండు దశాబ్దాల అవిశ్రాంత పోరాట యోధుడు బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్‌ను కురుమ సంఘం మండలనాయకులు బండి శ్రీనివాస్, పోసుగొండ మధులు ఆదివారం పారుపల్లిలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీలు అనుసరించాల్సిన వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం బీసీనేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ స్థానికసంస్థల ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులకు పట్టం కట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.త్వరలోనే స్థానిక ఎన్నికలు-బీసీల స్థితిగతులు అనే అంశంపై మండలస్థాయి సమావేశం నిర్వహించి దీనికి బీసీ మేధావులను, కులసంఘాల నాయకులను, అన్ని రాజకీయపక్షాల నాయకులను ఆహ్వానించనున్నట్లు తెలిపారు.



పాముకుంటలో బెల్ట్ షాపులు కొనసాగిస్తే కేసులు తప్పవు

తెలంగాణ-రాజపేట

పాముకుంట గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు కొనసాగిస్తే, అక్రమంగా మద్యం విక్రయిస్తే కేసులు తప్పవని ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక హెచ్చరించారు. శనివారం పాముకుంట గ్రామంలో పలు ఇండ్లలో బెల్ట్‌షాపులు కొనసాగిస్తున్నారనే అనుమానంతో సోదాలు చేశారు.వేలంపాట పాడినట్లు తెలియడంతో ఆమె మాట్లాడుతూ పాముకుంట గ్రామంలో అక్రమ మద్యం విక్రయించిన వారిపై వెంటనే కేసులు నమోదు చేస్తామని, వేలంపాట మరో తప్పిదమన్నారు.ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.రాజపేట మండలంలోని నాలుగు వైన్స్‌దుకాణాల యజమానులకు ఈ విషయాన్ని తెలియజేశారు.



నివాళులర్పించిన మదర్‌డెయిరీ మాజీ చైర్మెన్

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కంచి మైసయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం నార్మాక్స్ (మదర్‌డెయిరీ) మాజీ చైర్మెన్ గంగుల కృష్ణారెడ్డి మైసయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.నివాళులర్పించిన వారిలో కంచి శంకరయ్య, కడారి ఐలయ్య, గోపాల్‌రెడ్డి, పాపయ్య, తాడూరి సోమయ్య, గడ్డమీద స్వామి, తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట



రాజపేట పట్టణ కేంద్రానికి చెందిన పిట్టల సోమమ్మ, ఉప్పరి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబాలను గౌటే ఫౌండేషన్ చైర్మెన్ గౌటే లక్ష్మణ్ ఆదివారం పరామర్శించి ఇరువురికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లెని ఐలయ్య గొల్లెన రవి, కనకయ్య, ప్రశాంత్, సున్నంబట్టిరాజు, పెద్దోళ్ల సమ్మయ్య, కోయ అమరేందర్, బాబు, జహంగీర, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, గొల్లన నరసింహ, ఉప్పరియాదయ్య, కిష్టయ్య, పెద్దోళ్లసమ్మయ్య, కోయ అమరేందర్, కోయ బాబు, కోయ జహంగీర్, వరిమడ్ల కనకయ్య,అరుణ్, గణేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల రోజు 14 ట్రాక్టర్లకు ఇసుక రవాణాకు అనుమతి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలో ఇసుక మాఫియా రెవెన్యూ అధికారుల సహకారంతో ఇష్టారాజ్యంగా జరుగుతోంది. దీంతో అటు పోలీసు, ఇటు ప్రజలు జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రోజు గత నెల 27వ తేదీ రికార్డు స్థాయిలో 14 ట్రాక్టర్లకు ఇసుక రవాణా అనుమతి ఇవ్వడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు లెక్కలు తప్పి ఇసుకరవాణా జరిగింది. ఈ విషయంపై ఇన్‌చార్జి తహసీల్దార్‌కు చెప్పగా ఇసుక రవాణా అనుమతి కోసం తనకు నాయకుల నుండి తీవ్రఒత్తిడి వస్తున్నట్లు చెప్పారు. వాగు నీరు ప్రవహిస్తున్నప్పటికీ ప్రత్యేకంగా జేసీబీలు పెట్టుకుని ఇష్టం వచ్చినట్లుగా ఇసుక రవాణా చేసుకున్నారు. అత్యవసరం లేకున్నా ప్రభుత్వ అభివృద్ధి పనులు కాకున్నా 14 ట్రాక్టర్లకు ఇసుక అనుమతి ఇవ్వడంతో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ డిప్యూటీ తహసీల్దార్‌పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించాలని రైతులు డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆ శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం తెలిపారు.

మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలు భువనగిరి పట్టణం ఏకే ప్యాలెస్‌లో ఆదివారం బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణులకు ఆశీర్వచన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదాద్రి లక్ష్మీనర సింహ స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.



బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై ...

గ్రామీణ స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, వ్యవసాయ కూలీల, రైతు , విద్యార్థి, యువజన, మహిళ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రానున్న కాలంలో గ్రామీణ స్థాయి బంద్‌కు ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ పిలుపునిచ్చారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం పిల్లాయపల్లి గ్రామంలో జిల్లా నాయకత్వస్థాయి రాజకీయ శిక్షణా తరగతుల రెండవ రోజు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక విద్యార్థి యువజన మహిళా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, టెలికం, బీఎస్ఎన్ఎల్, రక్షణ రంగాలను సైతం ప్రైవేట్‌పరం చేయడం కోసం పాకులాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు చేయలేని అప్పు దేశంలో రూ.వందల కోట్ల అప్పులు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ సంస్థలకు రాయితీలు ఇచ్చే



బడ్జెట్ తప్ప పేద, మధ్యతరగతి ప్రజల కోసం కాదన్నారు.పేద మధ్యతరగతి ప్రజల బడ్జెట్ అంటూనే పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే బడ్జెట్‌గా కనిపిస్తుందని తెలిపారు.ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా బీజేపీ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామీణ, జిల్లా,మండల బంద్ లకు సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.ఒకటి రెండు హామీలు తప్ప మిగిలిన హామీలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్కడా మాట్లాడిన పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులు, వ్యవసాయ కూలీలు, రైతులు, మహిళలు, విద్యార్థి యువజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.లేకపోతే ప్రజల మధ్యన దోషిగా నిలబడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల్ల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాస చారి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మున్సిపల్ కార్యదర్శి దుబ్బాక జగన్ మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి, మంచాల మధు, శాఖ కార్యదర్శి పత్తి భిక్షపతి, అందెల జ్యోతి, పగిళ్ల లావణ్య, కాగు నర్సింహ, బాత్క భిక్షపతి, పగిళ్ల మల్లారెడ్డితో పాటు జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎండిన వరిపంటకు ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం ఇవ్వాలి



- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలో భూగర్భజలాలు అడగంటి ఎండిపోయిన వరి పంటను ప్రభుత్వ యంత్రాంగం, వ్యవసాయ అధికారులు పరిశీలించి పంటనష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని జనంపల్లి గ్రామంలో నీరందక ఎండిన రైతు పండుగ రాజమల్లుకు చెందిన వరి పంటను రైతు సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండలంలో 28వేల ఎకరాల వరి పంట సాగు చేపట్టగా ఇప్పటికి సుమారు 800 ఎకరాల వరకు వరి పంటకు నీరందక ఎండి పోయిందన్నారు. మండలంలోని సిరిపురం, వెల్లంకి, సర్నెనిగూడెం, కొమ్మాయిగూడెం, రామన్నపేట, జనంపల్లి, కక్కిరేణి, ఇస్కిల, పిల్లిగూడెం గ్రామాల్లో ఇప్పటికే పంటలు ఎండుతున్నాయాన్నారు. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇంకా రానున్న 10 రోజుల్లో ఎండలు ముదిరితే ఇంకా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అధికారులను క్షేత్రస్థాయికి పంపించి పంట నష్టం అంచనా నివేదికలను తెప్పించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, రైతుసంఘం మండలకార్యదర్శి బోయిని ఆనంద్, సీపీఐ (ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, గొరిగే సోములు, మేడి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్


భువనగిరి మండలంలోని చందుపట్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1999-2000 బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు సిల్వర్‌జూబ్లీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వపు ప్రధానోపాధ్యాయులు పుండరీకం, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, ప్రవీణ్ కుమార్ లు హాజరై ప్రారంభ ఉపన్యాసం చేశారు.వారు జీవితానికి సంబంధించి విద్యార్థులు గతంలో చేసిన అల్లరిచేష్టలను గుర్తు చేస్తూ, పూర్వపుజ్ఞాపకాలను నెమరేసుకున్నారు.విద్యార్థులు గురువులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మీరు చెప్పిన చదువు వలనే ఈరోజు ఈ స్థితిలో ఉన్నామని తెలిపారు. ప్రస్తుతం భయం, భక్తి లేకుండా ఉందని , విద్యార్థులకు ర్యాంకుల మోజులో జనరల్ నాలెడ్జి లేకుండా బట్టి చదువులు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు నరసింగరావు, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసన్న, మల్లిక, కృష్ణవేణి, అరుణ, సంతోష్, వడ్డేబోయినశేఖర్, ఈరబోయిన మహేందర్‌యాదవ్, ఆర్ఎంపీ కృష్ణయాదవ్, దానూలు పాల్గొన్నారు.

రోజురోజుకూ ఎండుతున్న పంట పొలాలు

- ఇప్పటికే వేల ఎకరాల్లో పంటనష్టం
- రోజురోజుకూ అడుగంటుతున్న భూగర్భజలాలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలో భూగర్భ జలాలు రోజు రోజుకి అడుగంటి పోతుండడంతో ఇప్పటికే వందల వేల ఎకరాల పంట నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు. కాల్వల ద్వారా కాళేశ్వరం నీరు రాకపోవడంతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ నెరవేర్చకపోవడంతో ఎండిపోతున్న పంట పొలాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని రాజపేట మండలం జలసాధన సమితి జేఏసీ అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేష్‌లు అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలో ఆరుగాలం శ్రమించి పండిస్తున్న రైతుల పంటలు ఎండిపోతున్న విషయాన్ని మీడియాకు తెలియజేశారు. 15వ, ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని



గొలుసుకట్టు చెరువులన్నీ నీటితో నింపుతామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. దోమల సిద్దులకు సంబంధించిన మూడు ఎకరాల పంట సేద్యంలో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో రెండు ఎకరాలు ఎండిపోయాయని పశువుల మేతకు పంటను వదిలేశారని ఇలాంటి సంఘటనలు మండలంలో ఎన్నో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాజంపేట మండలంలోని కుర్రారం, జాల, సింగారం గ్రామాల్లోని చెరువులను గోదావరి జలాలతో నింపి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

గొర్రెల పాక దగ్ధం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన బొబ్బల వెంకటయ్య గొర్రెలపాక శనివారం రాత్రి కాలి బూడిదైంది.గొర్రెలను మేత కోసం ఇతర ప్రాంతానికి తోలుకెళ్లడంతో ఖాళీగా ఉన్న గొర్రెల పాకను శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించి దగ్ధం చేసినట్లు బాధితుడు వెంకటయ్య ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంక టయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





బియ్యం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట పట్టణ కేంద్రానికి చెందిన బెస్తగూడెంలో గౌటే (బొంద్ర)లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రొప్రైటర్ నేమిలె కేదారీగౌడ్ ఆదివారం 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మిత్రులు గౌటే రాజు, మల్లేష్, బాలమల్లయ్య, చంద్రయ్య నర్సయ్య, బలనర్సయ్య, ఆంజనేయులు, బాలరాజు,శ్రీను, భాస్కర్, చేరుకు కర్ణకార్, పిండికూర మహేష్, పిండికూర చింటు, పిండికూర భాను, దిడ్డి అవినాష్ సట్టు నాని, జూపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైపుకు అన్నీ లీకేజీలే..

- ఏండ్ల తరబడిగా మంచినీరంతా వృథా

నవతెలంగాణ-రామన్నపేట

మంచినీటి ప్రాధాన్యత గురించి అందరికీ తెలుసు, మంచినీటి కోసం ప్రజల మధ్య, రాష్ట్రాల మధ్య, దేశాల మధ్య పంచాయతీలు, యుద్ధాలు అవుతూనే ఉంటాయి. రామన్నపేట మండల కేంద్రంలోని నాలుగు వార్డులకు మంచినీరు అందించే పైప్‌లైన్‌కు పగుళ్లు ఏర్పడి సంవత్సరాల తరబడి నీరు లీకేజై వృథాఅవుతూనే ఉంది. దుబ్బాక రోడ్డులోని వ్యవసాయ క్షేత్రంలో ఉన్న గ్రామపంచాయతీ బోరు నుండి బీసీ కాలనీలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ వరకు రెండు దశాబ్దాల క్రితం సుమారు 500 మీటర్ల పొడవు పైపులైన్ వేశారు. ఆ పైప్లైన్ ద్వారా ట్యాంకు కు నీరు చేరి అక్కడినుండి ప్రతి ఇంటికి నల్ల ద్వారా మంచినీరు చేరుతుంది. ఎండలు ముదురుతున్న కొద్దీ భూగర్భ జలం అడుగంటుతుండడంతో మంచినీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.





పట్టణంలోని వంజరివాడ, పెరికవాడ, బీసీ కాలనీలోని కొన్ని వీధులతోపాటు, మరి కొన్ని వార్డుల్లో మంచినీరు అందడం లేదని ప్రతిరోజు గగ్గోలు పెడుతూనే ఉన్నారు. పండుగల సమయంలో కక్ష కట్టినట్టు నీరు రాని పరిస్థితి ప్రతిసారి ఏర్పడుతుంది.సాంకేతిక లోపమై ఉండవచ్చు. కానీ, పర్యవేక్షణ లోపం మాత్రం స్పష్టంగా ఉందని చెప్పవచ్చు. రామన్నపేట పట్టణంలో భూగర్భజలాలు అడుగంటిన తీవ్ర స్థాయిలో నీటి ఎద్దడి మాత్రం ఎప్పుడూ ఏర్పడదని చెప్పవచ్చు. కేవలం పంచాయతీ అధికారుల పర్యవేక్షణా లోపం వల్లే ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కొక తప్పడం లేదు. లీకేజీ అవుతున్న పైపులైనుకు యుద్ధప్రతిపాదికన మరమ్మతులు నిర్వహిస్తే ఈ వేసవిలో నీటి ఎద్దడిని పూర్తిగా అరికట్టవచ్చని పట్టణ ప్రజలు పేర్కొన్నారు. పట్టణంలో ఈ వేసవి దృష్టిలో ఉంచుకొని పంచాయతీ అధికారులు నీరు వృథా కాకుండా పట్టణ వాసులకు అవగాహన కల్పించాలని, అవసరం ఉన్న నీటిని వాడుకున్న తర్వాత మిగిలిన నీటిని మోరీల్లోకి వృథాగా పోనివ్వకుండా గేట్‌వాల్ ఏర్పాటు చేసుకునేలా పర్యవేక్షణ చేయాలని, పబ్లిక్ నల్లాలకు గేట్ వాల్వులు బిగించాలని, నీటిని వృథా చేసే వారిని గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పలువురు పట్టణ ప్రజలు సూచిస్తున్నారు.

నీటివృథాను నివారించాలి
సామాజిక కార్యకర్త, రామన్నపేట, పాల్వంచ హరికిషన్



రాబోయే వేసవి కాలం దృష్ట్యా నీటి వృథాను అరికట్టే విధంగా, అవసరమైన మేరకు నీటిని వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. పైపులైన్‌లకు, వాడే ఇంటి నల్లాలకూ అవసరమైన చోట గేట్‌వాల్‌లు ఏర్పాటు చేయించాలి. డైరెక్ట్ నల్లా కనెక్షన్లు ఎవ్వరికీ ఇవ్వకూడదు. ఒకవేళ ఇచ్చినట్లయితే వాటిని తీసివేయాలి. కొందరి వల్ల చాలా మందికి నష్టం కల్గించే పరిస్థితులు రానివ్వొద్దు. నీటిఎద్దడి రాకుండా ముందుగానే ప్రణాళికలు చేసి వేసవి ఎద్దడిని నివారించేలా చైతన్యపర్చే చర్యలు చేపట్టాలి.వీధి జంక్షన్‌పాయింట్లలో ఏర్పాటు చేసిన పబ్లిక్‌నల్లాల నీరు వృథా చేయకుండా గ్రామపంచాయతీ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి.

గీత విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-చండూరు

స్థానిక గీత విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. చిన్నరులే పరిపాలకులుగా వారికి ఒక్కరోజు నిర్వహించిన పాత్రలో వారికి ఎదురైనా అంశాలు, సంఘటనలు, సమస్యల గురించి వేదికపై పంచుకున్నారు.రాబోయే భావిజీవితంలో తము ఉన్నత అధికారులుగా, రాజకీయ నాయకులుగా ఎదిగి నిజాయతీతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి ప్రజలకు సేవా చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ముఖ్యమంత్రిగా గండూరి సాయితేజ, విద్యాశాఖ మంత్రిగా చెరుపల్లి జ్యోతిర్మయి, డిఈవోగా సిద్ధి శ్రీనిధి, పాఠశాల కరస్పాండెంట్‌గా నర్సింగ్ నిధి, ప్రిన్సిపాల్‌గా ఎస్.నవ్య, శ్రీవాణి వ్యవహరించారు.పాఠశాల కరస్పాం డెంట్, ప్రిన్సిపల్ పోలోజు నర్సింహాచారి మాట్లాడుతూ విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తమతమ విధులు నిర్వర్తించి విద్యార్థి లోకానికి ఉపాధ్యాయులు అందించే సేవలను, గొప్పదనాన్ని కొనియాడారు.ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, దేశ పౌరులను నిష్ణాతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-డిండి

రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంభానికి మృతుని తోటి విద్యార్థులు రూ.30 వేల ఆర్థిక సహాయమును ఆదివారం అందచేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం రఘుపతి గ్రామానికి చెందిన సంబు వినోద్ గౌడ్ డిండి మండల కేంద్రంలోని వైన్స్‌లో పనిచేస్తున్నాడు. దురదృష్టవశాత్తు తాడూరు నుండి చెన్నారం మధ్య రోడ్డు మార్గమధ్యలో జరుగుతున్న కేఎల్ఐ కాలువ పనులలో తీసిన గుంతలో పడి వినోద్ మరణించాడు. అతనితోపాటు పదవ తరగతి చదివిన విద్యార్థులు అంతా కలిసి అతని కుటుంభానికి సహాయం అందించాలని ఉద్దేశంతో ముందుకు వచ్చి 30 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించేశారు. సహాయం అందచేసినవారు హరికృష్ణ గౌడ్, నరేష్, భాస్కర్, బాల్ రాం, ఆంజనేయులు, గణేష్, వెంకటేష్, రామ్, శేఖర్, చంద్రశేఖర్, కరుణాకర్, హనుమంతు తదితరులు ఉన్నారు.

'నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి'



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ శ్రీవిశ్వకర్మ కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించుకొని ఆమోదించుకున్న బైలా నిబంధనలకు అనుగుణంగా కార్పెంటర్స్, కష్టమర్లు సహకరించాలని యూనియన్ అధ్యక్షుడు కొండోజు మల్లిఖార్జునచారి అన్నారు. ఆదివారం చింతపల్లి బైపాస్ రోడ్డు వద్ద యూనియన్ కార్యాలయంలో సీనియర్ కార్పెంటర్స్‌తో ఏర్పాటైన బైలా కమిటీ సమావేశమై రూపొందించిన యూనియన్ విధివిధానాలు, హక్కులు, బాధ్యతలు, సభ్యుడి హక్కులు, బాధ్యతలు, పాలకవర్గం బాధ్యతలు, పాలకవర్గం బాధ్యతలు హక్కులు, విధివిధానాలకు సంబంధించిన శాశ్వత బైలాను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సందర్భంగా కొండోజు మల్లిఖార్జున్ మాట్లాడుతూ కార్పెంటర్స్ హక్కులకై, సమస్యల పరిష్కారానికై పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

కొంపెల్లిలో వైభవంగా సాగిన రథోత్సవం వేడుకలు



నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపల్లి శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం తెల్లవారుజామున వైభవంగా సాగాయి . డప్పు కోలాట వాయిద్యాలతో గ్రామంలోని ప్రతి వాడవాడకు రథంలో స్వామి వారికి ముడుపులు కానుకలు చెల్లించి గ్రామంలోని భక్తులు మొక్కలు చెల్లించి ముట్టజెప్పారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ వెదిరె విజేందర్రెడ్డి మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగిన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేసిన గ్రామంలోని ప్రజలకు, ఆలయ కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జాల వెంకన్నయాదవ్, బోయపర్తి లింగయ్య, గ్రామ పెద్దలు మక్కిన అప్పారావు, నామోజు రత్నాచారి, జీడిమడ్ల మల్లయ్య, దాం యాదయ్య, వీరమల్ల పురుషోత్తం, జీడిమడ్ల వెంకటయ్య, యాదయ్య, మల్లేష్, నాంపల్లి కృష్ణ, శంకర్ తదితరులు ఉన్నారు.

చర్లపల్లి శివారులో కల్వర్టు నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

చర్లపల్లి లో రైతులు పొలాలకు వెళ్లే మార్గంలో కల్వర్టు నిర్మాణం, సీసీరోడ్డు వేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం 15వ వార్డు చర్లపల్లిలో ప్రజాసమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా ప్రజాసమస్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ చర్లపల్లి కి సంబంధించిన సుమారు 400 మంది రైతులు చెరువు కింద ఉన్న పొలాల దగ్గరికి వెళ్లడానికి చెరువు పక్కన కల్వర్టు నిర్మాణం చేయడం ద్వారా రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. వర్షాకాలంలో రోడ్డు వెంబడి జాలునీరు ప్రవహించి నడవడానికి కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. చెరువు కింద సుమారు 500 ఎకరాల పొలాలకు సంబంధించిన రైతులు ట్రాక్టర్లు ,ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి రోడ్డు గుంతలమయం కావడం చెరువు పక్కన నీరు ఉండడంతో దాటడం ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.చెరువు పక్కన కల్వర్టు నిర్మాణం చేసి చర్లపల్లి నుండి చెరువుకట్ట వరకు సీసీరోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం కల్వర్టు నిర్మాణం చేస్తామని పరిశీలించి నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జోక్యం చేసుకొని సుమారు 400 మంది రైతులకు ఉపయోగపడే రోడ్డు, కల్వర్టు నిర్మాణం చేయాలని, లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆందోళన చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, దండంపల్లి సరోజ ,భూతం అరుణ ,గుండాల నరేష్, పాలాదికార్తీక్ , గౌరిదేవి మధుసూదన్, కాసర్ల గౌతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



నవతెలంగాణ-చిట్యాల

విజయవాడ-హైదరాబాదు జాతీయ రహదారి 65 పై ఆదివారం తెల్లవారు జామున లారీ కారును ఢీకొట్టడంతో సయ్యద్ నవాజ్ (28) మహమ్మద్ జుబేరా (28) తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు.ఎస్సై నకిరేకంటి ధర్మ తెలిపిన వివరాల ప్రకారం .షోయబ్ సయ్యద్ సలీం స్నేహితుడు మహమ్మద్ సల్మాన్ లు కలిసి నల్లగొండ నుండి TC05-8-2054 నెంబర్ గల బేలోనా కారులో హైదరాబాద్ వెళ్లి వెల్డింగ్ పనులు చూసుకొని అదే కారులో నల్గొండకు బయలుదేరి వస్తుండగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పెద్ద కాపర్తి శివారులోకి వచ్చేసరికి తెల్లవారుజామున RT -11-GB-7376 నెంబర్ గల లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వెనక నుండి కారును ఢీకొట్టింది. కారు ముందు వెళు న్న NL 07-D-0613 నెంబర్ గల సమన్వి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టడంతో బస్సు ముందు వెళ్తున్న TS-05-FN-1341 నెంబర్ గల క్రెటా కార్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బెలినో కారు ముందు వెళ్తున్న బస్సును ఢీకొట్టడంతో కారు నడుపుతున్న సయ్యద్ నవాజ్ ముందు కూర్చున్న మహమ్మద్ జుబేరాలు బలమైన గాయాలుతో అక్కడికక్కడే చనిపోయారు.బెలోనో కారులో వెనుక కూర్చున్న షోయబ్ ముస్తఫా,సల్మాన్ లకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం నల్గొండలోని నవ్య హాస్పిటల్‌కు తరలించారు. ఎప్పుడు తీవ్ర రద్దీగా ఉండే జాతీయ రహదారిపై ప్రమాదం జరగడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ అంతరాయం కలగడంతో పోలీసులు ప్రమాదం జరిగిన వాహనాలను రోడ్డు పక్కకు జరిపి ట్రాఫిక్‌ను క్లియర్ చేయడం జరిగింది ఫిర్యాదుదారుని తండ్రి సయ్యద్ నయీమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడ పట్టణంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని కటకమ్మగూడెం రోడ్డులో గల గ్రౌండ్లో కోదాడ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డితో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు.నేటి యువత చదువుతోపాటు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మొదటి బహుమతి దాత రాజేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, కర్ల సుందర్ బాబు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక అధ్యక్షులు పంది తిరపయ్య, షేక్ మస్తాన్ నిర్వాహకులు లాజర్,భరత్, కోటేష్, సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలి

నవతెలంగాణ-డిండి

భవన నిర్మాణ కార్మికులకు ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కందుకూరులో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం డిండి మండల 8వ, మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్ లైన్‌లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ విఫలమైందని ఆరోపించారు. ఈ మహాసభలో డిండి మాజీ ఎంపీపీ బొడ్డుపల్లి వెంకట రమణ, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.మైనోద్దీన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనే వెంకటేశ్వర్లు, బి.లింగయ్య, ఏ.దేవయ్య, వి.ప్రవీణ్, బి.సాయిలు, నాగయ్య, ఏ. చెన్నయ్య, టీ.మల్లేష్, నీరంజన్, రాములు, తిరుపతయ్య, సత్తయ్య, కే. శ్రీను, అయోధ్య, ఆంజనేయులు, రవి, గ్రామ పంచాయతీ యునియన్ నాయకులు జవహర్ లాల్, ఏ.ఉస్సేన్ పాల్గొన్నారు.



బడ్జెట్ పేదల బడ్జెట్ కాదు.. కార్పొరేట్ శక్తుల బడ్జెట్

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



పార్లమెంట్‌లో నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడుతూ దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అనే నినాదంతో గురజాడ స్ఫూర్తితో ప్రవేశపెట్టిన కేంద్ర వార్షిక బడ్జెట్ పేదలు, యువత, రైతులు, మహిళలకు, కార్మికులకు ప్రాధాన్యతిస్తున్నామని మాటలు చెప్పి కేటాయింపుల్లో మాత్రం భారీ కోతలు విధించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు.ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో జిల్లా నాయకత్వస్థాయి రాజకీయ శిక్షణా తరగతుల సందర్భంగా శాఖ కార్యదర్శి పత్తి భిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిదోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్ కాకుండా పెద్దల బడ్జెట్‌గా బడా కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదిగా ఉందన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో రూ.47 వేల కోట్ల విలువ చేసే వాటాలను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని కేంద్రం నిర్ణయించడం దారుణమన్నారు.అదేవిధంగా బీమా రంగంలో 100శాతం ఎఫ్‌బీఐలను అనుమతిస్తూ దేశీయ బీమాసంస్థలను ప్రమాదంలో పడేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 0శాతం పేదరికం లక్ష్యం అంటూనే ఆ వర్గాల ఉన్నతి కోసం తీసుకున్న చర్యలను మాత్రం వెల్లడించలేదన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒకరకంగా మిగతా రాష్ట్రాలకు ఒకరకంగా బడ్జెట్ కేటాయింపు జరిగిందని కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదని వారు అన్నారు. ప్రధానంగా మూసి ప్రక్షాళన కోసం కేటాయించింది ఏమీలేదని, దళితులు గిరిజనులకు బడ్జెట్ వాటాలో పెంచవలసింది పోయి తగ్గించడం ఏమిటని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న బీజేపీ మంత్రులు రాష్ట్రానికి జరిగిన వివక్షతపై కనీసం నోరు మెదపడం లేదని వారు బీజేపీ ప్రభుత్వంలో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్న రాష్ట్రానికి కేటాయించింది గుండు సున్నా అని వారు ఎద్దేవా చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఏమాత్రం ఘాటుగా విమర్శ లేకుండా ఉందన్నారు. మొత్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్ కాదు ఇది బడా కార్పొరేట్ శక్తుల బడ్జెట్ అని వారు విమర్శించారు.ప్రభుత్వాలు ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల అందించినట్లయితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానంతో సంక్షోభం ఏర్పడి సమానత్వం కోసం పోరాడే ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారన్నారు.సమస్య పరిష్కారం కోసం సోషలిజమే మార్గమన్నారు. రాబోయే కాలంలో కమ్యూనిజానికి మంచి రోజులు రాబోతున్నాయి.. ప్రజలందరూ కమ్యూనిస్టుల నిర్వహిస్తున్న ప్రజాపోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదు రైతు భరోసా కల్యాణలక్ష్మీ, తులం బంగారం మహిళలకు రూ.2500 నిరుద్యోగ భృతి అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయా లేని పక్షంలో ప్రజా కోర్టులో గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు.గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకమిటీసభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, ప్రసాదం విష్ణు, దుబ్బాక జగన్, మంచాల మధు, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, మండల నాయకులు ,గ్రామప్రజలు పాల్గొన్నారు.

మరోమారు తెరపైకి మూసీ జలాలు

- మూసీ జలాల సాధన కోసం కదులుతున్న ప్రజలు
- ఏర్పాటైన మూసీ జలసాధన కమిటీ
- 4న సర్వేల్‌లో సదస్సు

మూసీ జలాల ప్రస్తావన మరోమారు ఎట్లాంటి సాగునీటి వనరులు లేని మునుగోడు నియోజక వర్గ రైతాంగానికి మూసీ జలాలే సునాయాసం 2005లో మునుగోడు నియోజక వర్గ ప్రాంతానికి సాగునీలను తీసుకొచ్చేందుకు తీవ్ర ప్రయత్నం చేసిన అఖిలపక్ష పార్టీల నాయకులు ఈ ప్రాంతానికి మూసీజలాల కంటే కృష్ణా జలాలే సురక్షితమైనవిగా భావించారు. అందుకు ఆయా పార్టీల ఆధ్వర్యంలో ఎవరి శక్తి మేరకు వారు ప్రయత్నాలు చేస్తున్నారు.నక్కలగండి ఎత్తిపోతల పథకం ద్వారా మునుగోడు దేవరకొండ ప్రాంతాలకు సాగు నీరు ఇచ్చేందుకు ప్రతిపాదించిన సాగునీటి ప్రాజెక్టులను పాలకులు సాగదీస్తుండడంతో మరోమారు ఈ ప్రాంతనాయకులు మూసీజలాలు తెరపైకి తెస్తున్నట్టు తెలుస్తుంది.



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

చౌటుప్పల్,నారాయణపురం మండలాలకు మూసీ సాగునీరే శరణ్యం అంటున్నారు.'ఏ అత్తలేనామెకు గుడ్డి అత్త అయినా ఫర్వాలేదు' అన్నట్టు ఎట్లాంటి సాగునీటి వనరులు లేని ఈ ప్రాంత రైతులు మూసీజలాలైన సరే అంటున్నారు.మూసీ జలాల సాధనను మరోసారి తెరపైకి తీసుకొచ్చారు.శ్రీ ఆందోల్ మైసమ్మ పేరుతో మూసీజలాల సాధన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.హయత్‌నగర్ మండలం బాచారం నుండి మూసీ నీటి కాలువను మళ్ళించడం ద్వారా చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లోని చెరువులను నింపవచ్చని నీటిపారుదల శాఖ నిపుణులు తమ సర్వేలో తేల్చి చెప్పారు.ఆ నిపుణుల సర్వే ఆధారంగానే ఇక్కడ ప్రజలు మూసీనీటి కోసం ఉద్యమానికి సిద్ధమవుతున్నారు.లబ్ధి పొందే చౌటుప్పల్,నారాయణపురం మండలాలకు సంబంధించిన ఆయాగ్రామాల రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు నారాయణపురం మండలంలోని సర్వేలు గ్రామంలోని కార్తికేయ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం కమిటీ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేసినట్టు తెలిసింది.ఎటువంటి సాగునీటి వనరులు లేని మునుగోడు నియోజకవర్గం ప్రజలు రానున్న కాలంలో తమ ప్రాంతం ఎడారిగా మారకూడదనుకుంటున్నారు.ఎక్కడో ఉన్న గోదావరిజలాలు తమ ప్రాంతానికి రావానుకున్నారు.కృష్ణా జలాలు వచ్చే అవకాశం ఉన్న అవి కన్ను చూపు మేరలో కనిపించడం లేదు. దీంతో తమ నియోజకవర్గానికి పక్కనే ఉన్న మూసీ నది నీటి కోసం కదం తొక్కడానికి సిద్ధమవుతున్నారు.అందులో భాగంగానే సర్వేల గ్రామంలో సదస్సు నిర్వహిస్తున్నారు.

గతంలోనే ప్రయత్నం:ఎట్లాంటి సాగునీటి వనరులు లేని మునుగోడు నియోజక వర్గానికి మూసీ సాగునీరు అందించాలని 2005 లోనే అఖిలపక్ష పార్టీల నాయకులు ఉద్యమించారు. నియోజకవర్గ వ్యాప్తంగా గల ఆరు మండలాల్లో జీవ ప్రచారం నిర్వహించారు.అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ఆయా పార్టీల జిల్లా నేతలు తరలివచ్చారు. సీపీఐ నుండి అప్పటి స్థానిక ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, సీపీఐ(ఎం) నుండి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నుండి మాజీ ఎమ్మెల్యే పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, టీడీపీ నుండి మాజీ మాజీ ఎమ్మెల్యే ఉమా మాధవరెడ్డి,మాజీ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి,బీఆర్ఎస్ నుండి అప్పటి జిల్లా అధ్యక్షులు తిప్పన విజయసింహారెడ్డి హాజరయ్యారు.హయత్‌నగర్ మండలం బాచారం నుండి మూసీ నీటి కాలువను మళ్ళించడం ద్వారా చౌటుప్పల్, నారాయణపురం, మునుగోడు,చండూరు, మండలాల్లోని చెరువుల నింపవచ్చని నీటిపారుదల శాఖ నిపుణులు తమ సర్వేలో తేల్చి చెప్పారు.ఆ నిపుణుల సర్వే ఆధారంగానే ఇక్కడ ప్రజలు మూసి నీటి కోసం ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. అయితే తమకు మూసి నది నిక్కరజలాలు అవసరం లేదని ఇక్కడి ప్రజలు పేర్కొంటున్నారు. హైదరాబాదు ప్రజలకు మంచినీరు అందించేందుకు తమ నియోజకవర్గ మీదుగా పైప్ లైన్ ద్వారా కృష్ణా జలాలు తీసుకెళ్లారని ఆ నీటిని వాడుకున్నాక మురుగునీటి కింద 80 శాతం నీరు తిరిగి మూసిలో కలుస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.ఈ నీరు మూసిలో చేరుతున్న అదనపు జలాలే అని వాటిని వాడుకునే హక్కు తమ ప్రాంత ప్రజలకు ఉందని వారు భావిస్తున్నారు.బాచారం నుండి మూసి నీటిని మళ్లించడం ద్వారా తమ ప్రాంతాన్ని కొంతమేరకు సస్యశ్యామల చేయొచ్చని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.బాచారం నుండి మూసి కాలువ తవ్వడం ద్వారా కైతాపురం చెరువు నుండి చౌటుప్పల్ మండలంలోని లక్కారం, చౌటుప్పల్,పంతంగి, ఆరెగూడెం,కాట్రేవు చెరువులతోపాటు చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి, ఏపూరు చెరువులు నిండే అవకాశం ఉందని నిపుణులు తమ సర్వేలో తేల్చారు.అదే విధంగా కైతాపురం చెరువు నుండి మరో కాలువ ద్వారా దేవలమ్మ నాగారం, తంగడపల్లి, నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం,సర్వేలు, మల్లారెడ్డిగూడెం,గుజ్జ చెరువులు నింపి అక్కడ నుండి మునుగోడు మండలంలోని కోతలారం, పలివెల చెరువుల్లోకి నీటిని మళ్లించే అవకాశం ఉంది. దేవాల్లమ్మ నాగారం చెరువు నుండి నీళ్ల కొండ చెరువు, జానకమ్మ చెరువు, కంకణాలగూడెం,సర్వేలు గ్రామాల్లోని చెరువు కుంటలను నింపవచ్చు. నీలకొండ చెరువు నుండి నారాయణపురంలోని కొత్తచెరువు,మేలచెరువు నుండి కొత్తగూడెం,లింగం వారిగూడెం,పుట్టపాక చెరువులను నింపడానికి అవకాశం ఉంది. మేళ్లచెరువు నుండి తిరిగి జనగాం, వెలమకన్నె, కలకుంట్ల,చల్మెడ,కొంపల్లి, చీకటిమామిడి,చొల్లేడు, చెరువులు నింపవచ్చు. తిరిగి మల్కాచెరువు నుండి చిల్లాపురం,పెద్దచెరువు, వాయిలపల్లి,గట్టుప్పల్, తేరేట్‌పల్లి,కొండాపురం, పుల్లెంల చెరువులను నింపవచ్చని అక్కడ ప్రజలు పేర్కొంటున్నారు.అందువల్లే ప్రధానమైన బాచారం నుండి మూసీ నది జలాల కోసం రాజకీయాలకతీతంగా అక్కడ ప్రజలు ఉద్యమానికి సిద్ధపడ్డారు.20 ఏండ్లుగా ఈ ప్రాంతానికి కృష్ణా సాగునీరందించడంలో పాలకులు విఫలం చెందడంతో తిరిగి పక్కనే ఉన్న మూసీజలాల సాధన కోసం మరో మారు ఉద్యమానికి సిద్ధమవుతున్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం, ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఆదివారం, గంధమాల చంద్రయ్య కూతురు వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్ గౌడ్‌పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్ గౌడ్ తమ సొంత నిధులతో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్‌గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, సీనియర్ మండలనాయకులు దుంబాల వెంకటరెడ్డి, శిఖ ఉపేందర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ ఏమాల ఎలేందర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ డైరెక్టర్ ఎండి నసరుద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాండవుల సత్య ప్రకాష్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు వినోద్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజం లచ్చి నరసయ్య, సగ్గుకిష్టయ్య, గొట్టిపర్తి బాలరాజ్, ఉప్పునూతల రాజశేఖర్, గజం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



ప్రణాళికాబద్ధంగా చదివితేనే లక్ష్యాన్ని చేరొచ్చు

నవతెలంగాణ-నకిరేకల్

విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ముస్కు రవీందర్, ఉపాధ్యాయులు సత్యవతి, శ్రీను, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో గంజాయి పట్టివేత

- వివరాలు వెల్లడించిన భువనగిరి డీసీపీ రాజేశ్‌చంద్ర

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు పెద్ద ఎత్తున గంజాయిని పట్టుకున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి కారులో గంజాయిని మహారాష్ట్రకు తరలిస్తున్నారని చౌటుప్పల్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ ఇన్స్పెక్టర్ జి.మన్మథకుమార్ పర్యవేక్షణలో స్థానిక పోలీసులు పంతంగి టోల్ ప్లాజా వద్ద శనివారం సాయంత్రం మాటువేసి సుమారు 102 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.భువనగిరి డీసీపీ ఎం.రాజేష్ చంద్ర చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం వివరాలు వెల్లడించారు.మహారాష్ట్రకు చెందిన నిఖిల్ కైలాస్ గైక్వాడ్ (36) అనే వ్యక్తి కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి విక్రయించేవాడు.తాను సొంతంగా గంజాయిని వ్యాపారం చేస్తే నష్టాలు వస్తుండడంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సేతు అనే వ్యాపారిని కలిసి గంజాయి వ్యాపారం గురించి వివరించాడు.కాంట్రాక్ట్ పద్ధతిన సేతుతో ఒప్పందం కుదుర్చుకొని గంజాయి రవాణా ప్రారంభించాడు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని నర్సీపట్నంనకు చెందిన వీరబాబు అనే వ్యక్తిని కలిసి 102 కిలోల గంజాయి కొనుగోలు చేసి మారుతీ కారులో విజయవాడ నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు తరలించేందుకు పథకం రచించాడు.

కారు నెంబర్ ప్లేట్లు మారుస్తూ రవాణా

అఖిల్ కైలాస్ గైక్వాడ్ తన తెలివిని ఉపయోగించి ఎక్కడా కూడా పోలీసుల కంటపడకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర వరకు కారులోనే గంజాయిని తరలించడంలో ఆరితేరి పోయాడు. నర్సీపట్నంలోని వీరబాబు దగ్గరకు వెళ్లేటప్పుడు కారుకు ఏపీ రిజిస్ట్రేషన్ తో ఉన్న నెంబర్ ప్లేటు బిగించుకొని వెళ్లి గంజాయి ఖరీదు చేయడం,అక్కడి నుంచి హైదరాబాద్ మీదుగా కర్నాటక వెళ్లేలోపు మార్గమధ్యలో కర్నాటక నెంబర్ ప్లేట్ మార్చడం.. ఆ తరువాత మహారాష్ట్ర బోర్డర్ చేరుకునే లోపు మహారాష్ట్ర నెంబర్ ప్లేట్ బిగించుకుంటూ పోలీసులకు చిక్కకుండా గంజాయి వ్యాపారం చేయడం అలవాటుగా మారింది.

పక్కా సమాచారంతో పట్టివేత

విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి మారుతీ కారులో మహారాష్ట్రకు గంజాయి రవాణా కొనసాగిస్తున్నారని చౌటుప్పల్ పోలీసులకు శనివారం సాయంత్రం పక్కా సమాచారం అందింది.దీంతో అప్రమత్తమైన చౌటుప్పల్ పోలీసులు స్థానిక ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పంతంగి టోల్‌ప్లాజా వద్ద మాటువేసి కూర్చున్నారు.ఏపీ నుంచి కారులో గంజాయి రవాణా చేస్తూ నిఖిల్ కైలాస్ గైక్వాడ్ పంతంగి టోల్ ప్లాజా వద్దకు చేరుకున్నాడు.కారును తనిఖీ చేసి 51 ప్యాకెట్లలో ఉన్న 102 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి సెల్ ఫోను,మారుతీ కారు సీజ్ చేశామని డీసీపీ రాజేష్ చంద్ర తెలిపారు.

స్థానిక పోలీసులకు ప్రోత్సాహకాలు

అత్యంత చాకచక్యంగా నిర్వహణ కొనసాగిస్తూ పంతంగి టోల్‌ప్లాజా వద్ద సుమారు 100 కిలోలకు పైగా గంజాయిని పట్టుకున్న సందర్భంగా చౌటుప్పల్ పోలీసులను భువనగిరి డీసీపీ ఎం.రాజేష్‌చంద్ర శనివారం అభినందించారు.ప్రోత్సాహక బహుమతిగా పారితోషికాన్ని అందజేశారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ జి.మన్మథకుమార్, చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి ఎస్ఐలు కె.యాదగిరి, కృష్ణమల్,సురా, భాస్కర్‌రెడ్డి, యాదవరెడ్డి భరద్వాజ్, సందీప్,పాపయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | మార్చి 03, 2025 | www.navatelangana.com

ఎంజీయూ స్టాఫ్ క్వార్టర్స్ ప్రారంభం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అధ్యాపకుల గృహ సముదాయాన్ని ఉపకులపతి ఆచార్య ఖాజాఅల్తాఫ్ హుస్సేన్ అధికారులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు నిత్యం అందుబాటులో ఉండడం ద్వారా విద్యార్థులకు మెరుగైన సేవలతో పాటు నాణ్యమైన పరిశోధనలకు అవకాశం ఉంటుందన్నారు. ఎంజీయూ సైతం ఐఐటీ తరహా రెసిడెన్షియల్ క్యాంపస్‌గా రూపుదాల్చడానికి ఇదొక ముందడుగుగా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఆచార్య ఆకులరవి, డా శ్రీదేవి, ఆచార్య కొప్పులఅంజిరెడ్డి, డా వై.ప్రశాంతి, డా ఉపేందర్‌రెడ్డి, డా మద్దిలేటి, ఇంజనీర్ శైలజ, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల, ఇంటి స్థలం, రూ.25 వేల పింఛన్ ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్‌కె.చాంద్ కోరారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి పోస్ట్‌కార్డ్ రాసి మండల కేంద్రంలోని పోస్టాఫీస్ వద్ద ఉన్న పోస్ట్‌బాక్స్‌లో వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుబాబు, మాజీ ఎంపీటీసీ సాల్వేర్‌అశోక్, మాజీఉపసర్పంచ్ గంగాపురంయాదయ్య, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్, జిల్లా ఉద్యమనాయకులు బొడ్డుపల్లి లింగయ్య మాజీ ఉపసర్పంచ్ ఎండి ఇమామ్‌సాబ్, న్యాయవాది ఉద్యమ నాయకులు కూనూరు శ్రీనివాస్‌గౌడ్, పాండు రంగాచారి, బెడద లింగస్వామి, ఆముదంశ్రీను, కందులనరసింహ, ఆంజనేయులు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

కరువు కాటకాల నుండి రైతాంగాన్ని కాపాడాలి

- ప్రతి ఎకరానికి రూ.30 వేలివ్వాలి
- పంట బీమా పథకాన్ని అమలు చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సూర్యాపేట

వర్ష భావ పరిస్థితులతో పాటు, శ్రీరామ్ సాగర్ పరిధిలోని ఆయకట్టుకు సకాలంలో వారాభంది ప్రకారం నీటిని విడుదల చేయడంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు నీటి పారుదల శాఖ అధికారులు పూర్తిగా విఫలమైనారని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు విమర్శించారు. ఆదివారం పెన్ పహాడ్ మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీరామ్ సాగర్ కాలువ ద్వారా నీరు చివరి ఆయకట్టు వరకు వస్తున్నాయని ఆశ పడ్డ రైతాంగాన్ని తీవ్రమైన నష్టాల ఊబిలోకి నెట్టివేయబడ్డారని నెమ్మాది ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి తీవ్రత ఫిబ్రవరి నెల నుండి మొదలైనాయని, మార్చి నుండి మే నెల వరకు ఎండలు మండే పరిస్తితి వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ఇప్పటికే ప్రకటించారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రానున్న కాలంలో నీటి ఎద్దడి ఏర్పడుతుందన్నారు.ఈ పరిస్థితుల్లో పట్టణ స్థాయి నుండి గ్రామీణ ప్రాంతాలలో కూడా త్రాగు నీటి సమస్య తీవ్రమయ్యే పరిస్థితి వచ్చిందన్నారు.చిన్న సన్న కార్ రైతులు తమకు ఉన్న వ్యవసాయం లో వారి పంట ఎకరానికి 30 వేలు ఖర్చు చేస్తే నీరు అందక పశువులకు మేతకు వదలి వేశారన్నారు. రెవిన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించడంలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నారని విమర్శించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టకుండా డిల్లీ కి వెళ్లి ప్రదర్శనలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి పక్ష పార్టీ లుగా ఉన్న బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడమే తప్ప కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాబట్టడం లో పూర్తిగా విఫలమైనారని ఆయన విమర్శించారు. రానున్న రోజుల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు షేక్ సైదా, జె నర్సింహ రావు, దనియాకుల శ్రీకాంత్, మద్దెల జ్యోతీ, జూలకంటి విజయ లక్ష్మి, మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకురాలు మేకన బోయిన సైధమ్మ, ఖాజాభి, సుశీలలు పాల్గొన్నారు.

గాదె శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను సాధించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



గాదే శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. గాదే శ్రీనివాస్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రామచంద్రగూడ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజలేని పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. పేదవారికి ఉండేందుకు ఇండ్లు ఇవ్వాలని అనేక పోరాటాలు చేశారని, వందలాది మంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించారని చెప్పారు. పార్టీ నిర్మాణం బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేశారని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల కోసం ఉద్యమాలు చేశారని చెప్పారు. ఆయన నాయకత్వంలో ఎంతోమంది కమ్యూనిస్టులుగా నిలిచారన్నారు. ఆయన చూపిన మార్గాన్ని కమ్యూనిస్టు కార్యకర్తలు నడవాలన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, గాదె పద్మ అరుణ, రాంచంద్రు, వీరా చారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 'లోకం పోకడ' పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1979-80 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థి యరకల యాదయ్య రచించిన లోకం పోకడ కవిత్వ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముస్కు కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాహిత్యాన్ని పెంపొందించేందుకు కవులు, రచయితలకు అండదండగా ఉండి పుస్తక ముద్రణలకు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. దయనీయ స్థితిలో ఉన్న పాఠశాల అభివృద్ధికి ఆర్థికసాయం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తికి స్పందించిన పన్నాల జనార్దన్‌రెడ్డి రూ. 50 వేలు, ముసుకు రమేష్‌రెడ్డి రూ.50 వేలు, గింజల నరసింహారెడ్డి రూ. 10 వేలు, సిహెచ్.చంద్రమౌళి రూ. 20 వేలు విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు గింజల నరసింహారెడ్డి, ఆర్వీ ప్రభాకర్‌రావు, కె.వెంకటయ్య, సిహెచ్. చంద్రమౌళి, సుగుణ, పూర్వ విద్యార్థులు పన్నాల జనార్ధన్‌రెడ్డి, ముస్కు రమేష్‌రెడ్డి, తోకల సంజీవరెడ్డి, గుండంరాజు రామచందర్రావు, రాచకొండ కృష్ణయ్య, కసుకల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-చండూరు



విద్యార్థులు ప్రతిభాపరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ కోరారు.ఆదివారం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను చండూరు కేంద్రంలోని ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహం లో విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటివి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతుందన్నారు. అన్నారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మాటలతో పాస్ అయి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కోరుకుంటుందన్నారు. పదో తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరేష్,శివ ,ప్రసాద్ గణేష్,సాయి, మహేష్ ,మనోజు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థులు ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని బక్కలవాడ హైస్కూల్ హెడ్మాస్టర్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి కోరారు. ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను పట్టణంలో బక్కలవాడ హైస్కూల్ కేంద్రంలో విడుదల చేసి మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో వారిలో భయాందోళన ఉండకుండా ఈ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. ఎస్ఎఫ్ఐ ఎప్పుడు బంద్‌లు ఆందోళనలు కార్యక్రమాలు కాకుండా విద్యార్థులకు మోడల్ టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్, మరియు విద్యార్థులకు క్రీడాపోటీ లాంటి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ దృఢ సంకల్పంతో పనిచేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ లో విద్యార్థులు చేరి అందరికీ విద్యా వైద్యం అందింతవరకు భారత విద్యార్థి పరిరక్షణ సమస్యల పోరాటాలు నిర్వహిస్తుందని ఈ పోరాటంలో విద్యార్థులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు కార్యదర్శులు జగన్ సైదా నాయక్ స్కూల్స్ డైరెక్టలు జైరాజ్ సార్ శ్రీనివాస్ రెడ్డి సార్ యూటీఎఫ్ నాయకులు దాశివ శ్రీను శ్రీరామ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న ప్రసన్న నాయకులు అఖిల్ అనిల్ బన్నీ రవి కిరణ్ కొండక్ నరేష్,శివ ,ప్రసాద్ గణేష్,సాయి, మహేష్ ,మనోజు పాల్గొన్నారు.

'పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

విద్యార్థినిలు పట్టుదల, ఓర్పు, విశ్వాసంతోనే అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలంగాణ సైకాలజిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని అవంతీపురంలోగల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు జీవన నైపుణ్యంపై అవగాహన సదస్సు నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే మంచి ఆలోచనలు కలిగి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. కాలం ప్రాణం లాంటిదని కాలంతో పోటీపడి మన శక్తి యుక్తులను ఉపయోగించుకోవాలని తెలిపారు. మన లక్ష్యాన్ని ప్రతిరోజు పదేపదే అనుకోవాలని, పాజిటీవ్‌గా ఆలోచించి ముందుకు వెళ్లాలని తెలిపారు. గెలుపు కొత్త సంతోషాన్ని ఇస్తుందని ఓటమి కొత్త అనుభవాన్ని కలిగిస్తుందని అన్నారు. మంచి అలవాట్లతో జీవనశైలిని మార్చుకోవాలని, నేటి సమాజంలో నైతిక విలువలు సన్నగిల్లుతున్నాయని, యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని, పర్యవసానంగా సమాజం వినాశానికి దారి చూపుతుందని అన్నారు. మొబైల్ కోరల్లో బాల్యం చిక్కుకుందని, దీని ద్వారా బాల్యంలోనే హింసాత్మక ప్రవర్తనకు గురవుతున్నారని, ఆన్‌లైన్ ఆటలతో జీవితాలను చేజేతులా ఛిద్రం చేసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బునాది గాని కాలువను పూర్తి చేయడంలో పాలకుల నిర్లక్ష్యం

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా పరిధిలోని పునాదిగాని కాలువ సకాలంలో పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ ఆరోపించారు.కాలువను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం భువనగిరి మండలం రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం బబ్బూరి అంజమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కలుషితమైన మూసీ నీళ్లతో లక్షలాది ఎకరాలు రైతులు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినప్పటికీ హామీలు ఇచ్చారు తప్ప అమలు పరచలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం పూర్తి చేసుకున్నప్పటికీ ప్రక్షాళన పేరుతో హడావుడి ప్రచారాలు చేస్తున్నారే తప్ప పునాదిగాని కాలువను పూర్తి చేయడం లేదన్నారు భువనగిరి, వలిగొండ, ఆత్మకూర్, మోత్కూర్, అడ్డగూడూరు, తిరుమలగిరి వరకు ఈ మూసీ కాలువలను ఉపయోగంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రాంతంలో వరి పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు బునాది గాని కాలువ ద్వారా సరిపడా నీళ్లు వస్తాయని పంటలు వేసిన రైతులకు వేసిన పంటలు ఎండిపోయి కన్నీళ్లే మిగిలాయన్నారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్, పట్టణ కార్యదర్శి రమేష్, నాయకులు పెంటయ్య, సత్తయ్య, మల్లారెడ్డి, పుల్లూరు పద్మ శంకర్ పాల్గొన్నారు.

బహుజన మహాసభ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

బహుజన మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో చెట్టు పల్లి కాశీరాం అధ్యక్షతన ఇండియాలో ఇప్పుడు ఏం చేయాలి అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బహుజన కార్మిక సంఘాల రాష్ట్ర కార్యదర్శి గాజుల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు మాంద్ర మల్లయ్యయాదవ్, బోల్లి కొండ లింగయ్య, నారబోయిన వెంకట యాదవ్, అక్కినేపల్లి వీరస్వామి, అంబటిచిరంజీవి, గజ్జి రవి, నల్ల చక్రపాణి, సాధుల నరసయ్య, ఒంటెపాక అంబేద్కర్, తిరుగుడు రవి, చెరుకు వెంకటాద్రి, యాతాకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్ లో యువతకు అధిక నిధులు కేటాయించాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-మునుగోడు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే వార్షిక బడ్జెట్‌లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలోని అమరవీరుల స్మారకభవనంలో ఏర్పాటుచేసిన మండలస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామినిచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా నిరుద్యోగ భృతి గురించి ఊసేత్తడం లేదన్నారు.రాబోయే వార్షిక బడ్జెట్‌లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించాలని,యువతకు ఉపాధి అవకాశాలకు రూ.1000 కోట్లతో యూత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియమాక నోటిఫికేషన్స్,పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ఫిబ్రవరిలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించినా ఇప్పటివరకు అమలు చేయడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ నియమకాలను చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల భరత్,జిల్లా సహాయ కార్యదర్శి కట్టా లింగస్వామి,మండల కార్యదర్శి యసరాని వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిములతో కలసి ఎమ్మెల్యే బీఎల్ఆర్ ప్రార్థనలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ప్రారంభోత్సవం సందర్భంగా ఉదయం ఫజర్ నమాజ్‌కు పట్టణంలోని సీతారాంపురం చిన్న మజీద్‌లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన ఈ పవిత్ర రంజాన్ మాసంలో, ప్రతీ రోజా ఆ అల్లానీ స్మరించుకుంటూ కఠినమైన ఉపవాస దీక్షలు చేస్తూ తమ పాపాలను శుద్ధి చేసుకునే గొప్ప అవకాశమే అన్నారు. ఈ పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలను భక్తి శ్రద్ధలతో విజయవంతంగా పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రతీ ఒక్క ముస్లిం సోదరులు అల్లా ఆశీస్సులతో వారు చూపించే సామాజిక బాటలో నడుచుకుంటూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొయిజ్, ముఫ్తి ఇమ్రాన్, మజీద్ కమిటీ అధ్యక్షులు హపీజోద్దిన్ పాషా,బాబా, సమద్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

పొలాలకు సాగునీరందించాలని రైతుల ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్



తమ పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్, తిప్పర్తి మండలాల రైతులు ఆదివారం ఎల్-11 తూము వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు మండలాల రైతులు మాట్లాడుతూ పానగల్ ఎస్ఎల్బీసీ డీ-40 కాలువ ద్వారా ఎల్-11 తూము నుండి నకిరేకల్ మండలంలోని గోరింకలపల్లి, మోదినిగూడెం, తిప్పర్తి మండలంలోని మామిడాల, ఇండ్లూరు, యాపలగూడెం, సర్వారం, గుర్రప్పగూడెం, మోత్కూరు, బుసిరెడ్డిగూడెం గ్రామాలకు వచ్చే సాగునీరు రాకుండా ఇరిగేషన్ అధికారులు గేటు అమర్చారన్నారు.వానాకాలం నుండి డీ-40 కాల్వ ద్వారా సాగునీరు వదలడం లేదన్నారు. తమ పంట పొలాలకు సాగునీరు అందించాలని నకిరేకల్-తిప్పర్తి రహదారిపై రాస్తారోకో చేస్తే పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారని పేర్కొన్నారు.పదేండ్లలో తూములకు గేట్లు వేయలేదని, తమ తూముకు మాత్రం ఎందుకు గేటు వేశారని ప్రశ్నించారు. అధికారులు స్పందించి తూముకు వేసిన గేటును తొలగించి వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

టెన్త్ విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేట్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. విద్యార్థులు శ్రమ మీ ఆయుధం అయితే విజయం మీ బానిస అవుతుందన్న సంగతి గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ, మధు, గోపి, తేజ పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటికి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-చండూరు



ఈ వేసవి కాలంలో తాగునీటికి ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె చండూరు మున్సిపల్ పట్టణంలో ,చండూరు గ్రామీణ ప్రాంతంలో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. చండూరు మున్సిపాలిటీతో పాటు, గ్రామపంచాయతీలలో జనాభా ఆధారంగా తాగునీటిని ఇవ్వాలని ,ఎక్కడైనా మిషన్ భగీరథ తాగునీటి వనరులు, బోర్లు చెడిపోయిన,మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే గుర్తించి వాటి మరమ్మతులకు కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలన్నారు. పైపులైన్ లీకేజీలను అరికట్టి తాగునీరివ్వాలని ఆదేశించారు.మిషన్ భగీరథ తాగునీటిని కేవలం తాగేందుకు మాత్రమే వినియోగించుకోవాలని, పశువులు, ఇండ్లు, కార్లు వంటి వాటిని శుభ్రం చేసుకునేందుకు, ఇతర అవసరాలకు మిషన్‌భగీరథ తాగునీటిని వాడవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాగునీటి విషయంలో అధికారులు, సిబ్బంది ఆలసత్వం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం మున్సిపల్ పరిధిలో 9వ వార్డులో ఉన్న జీఎస్ఎల్ఆర్‌ను పరిశీలించారు. ఏడవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఓహెచ్ఎస్ఆర్‌ను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, చండూరు ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ మున్వర్‌అలీ, పబ్లిక్ హెల్త్ డీఈ మనోహర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పూజిత, పంచాయతీరాజ్ ఈఈ, ఎంపీడీవో రాంరెడ్డి, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

పంటలకు సాలీడు రక్ష



- క్రిమి, కీటకాలను సాలీడు అడ్డుకుంటుంది

నవతెలంగాణ-రామన్నపేట

పంటల సాగులో సాలీడు(సాలెపురుగుకు) ఒక ప్రత్యేక స్థానం ఉంది. సాగులో పంటలకు మేలు చేసే మిత్ర పురుగులతో పాటు వంటలకు కీడు చేసే శత్రు పురుగులు ఉంటాయి. ఈ జాబితాలోకి వెళ్తే సాలీడు పురుగు రైతులకు మేలు చేసే మిత్ర పురుగు. పంటకు మేలు చేసే మిత్ర పురుగులు సాలీడు, అక్షింతల పురుగులు, మిడతలు, తూనీగలు తదితర జీవాలను మిత్రపురుగులుగా పరిగణిస్తారు. ఈ మిత్ర పురుగులు పొలంలో లేకుంటే పంటకు కీడు చేసే పురుగుల సంతతి పెరుగుతుంది.

సాలె పురుగు...

మాంసభక్షణ అనివార్యమైన పురుగులలో సాలెపురుగు ఒకటి. చిన్నచిన్నపురుగులు కీటకాలు దీనికి ఆహారం. ఆహారం కోసం ఇది పంటలపైన చక్కగా వల అల్లి దీనిలో చిక్కిన పురుగులను తిని జీవిస్తుంది.పంటల శత్రువు పురుగులైన దోమలు, ఉల్లికోడి, ఇతరకీటకాలు, పురుగులు సాలెపురుగులలో చిక్కి చనిపోతాయి.దీంతో వాటి వృద్ధి తగ్గి పంటలకు చీడపీడల నుండి రక్షించడంలో సాలెపురుగు ప్రధానమైందని చెప్పవచ్చు.దీని శరీరం రెండు భాగాలుగా విభజింపబడిఉంటుంది. తలభాగం ఛాతీభాగంతో కలిసి ఉంటుంది. సాలెపురుగుకు ఎనిమిది (8) కాళ్ళు ఉంటాయి. శరీరపు వెనక భాగం కింది వైపు పట్టుదారం తయారు చేసే గ్రంధులు ఉంటాయి. గ్రంథుల నుండి స్రవించే చిక్కటి ద్రవపదార్థం గాలికి చల్లబడి దారంగా మారుతుంది.

ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత

- ఎన్నికల కౌంటింగ్‌కి 530 మంది అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు
- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్- ఖమ్మం- నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ యం.ఎల్.సి ఎన్నికల కౌంటింగ్‌కు అర్జాల బావి వేర్ హౌస్ గోడౌన్స్ నందు ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికతో పాటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత జిల్లా పరిధిలో ఏ చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 530 మంది అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బీఎన్ఎస్-ఎస్ (144సెక్షన్) అమలులో ఉంటుందని నలుగురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా తిరగటం చేయకూడదని తెలిపారు. అదేవిధంగా అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు సెల్ ఫోన్లు, నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటిల్స్, లిక్విడ్, వాటర్ బాటిల్ , పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే ప్రధాన ఏజెంట్లు, కౌంటింగ్ ఏజంట్లు, మీడియా ప్రతినిధులు ఎన్నికల అధికారి జారీచేసిన ఫోటో గుర్తింపు కార్డు తప్పక వెంట ఉంచుకొని తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా కేటాయించిన పార్కింగ్ స్థలం లోనే వాహనాలు పార్క్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

మునుగోడులో ప్రభుత్వంపై వికలాంగుల వినూత్న నిరసన

నవతెలంగాణ-మునుగోడు



పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాని సీఎం రేవంత్‌రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ నల్గొండ జిల్లా మునుగోడులో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో ముక్కు నేలకు రాసి వికలాంగుల వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.78 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో పాలించే పాలకుల చేత వంచించబడి అభివృద్ధికి నోచుకోని అట్టడుగున ఉన్న ఏకైక సామాజిక వర్గం వికలాంగుల సామాజిక వర్గమన్నారు. రాజకీయ నాయకులు వికలాంగులను కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటూ అడుగడుగునా వారి సంక్షేమాన్ని విస్మరిస్తూ ,వారి సమస్యలపై చట్టసభల్లో మాట్లాడకపోవడంతో సకలాంగుల పాలకుల పాలనలో తమకు సంక్షేమం జరగదని గుర్తించి పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు వికలాంగుల జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. సంఘం మునుకోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి, రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి, మండల అధ్యక్షులు సహదేవు, ఉపాధ్యక్షులు వంటెపాక ముత్తయ్య, సంఘం చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న, రేణుక, అలివేలు, మంగమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షునిగా ముప్పవరం ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-మునుగోడు


మునుగోడు గ్రామానికి చెందిన ముప్పావరం ప్రవీణకుమార్‌ను ఆదివారం జరిగిన జిల్లా స్వర్ణకార సంఘం సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. నియామకపత్రాన్ని జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణకుమార్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ణకంటి సత్యం, జిల్లా కార్యదర్శి ఇనుగుర్తి గోవర్ధనాచారి, స్వర్ణకార సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

పదోతరగతి వరకు తమతో కలసి చదువుకొని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు తోటిమిత్రులు. రాజపేట మండల కేంద్రానికి చెందిన సట్టు కనకేష్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా 1995-96 పదో తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు గర్ల్స్ అండ్ బాయ్స్ తమ వంతు సహాయంగా రూ. 50 వేల రూపాయలను ఆదివారం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందించారు. కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన గొంగిడి దంపతులు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్స్ లో 11వ వార్డుకు చెందిన ఎలుగల పెద్దులు కూతురు రితిక వివాహం సుతారి శ్రీపతిబాబు తో ఆదివారం దినేష్ గార్డెన్ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించగా వివాహ వేడుకలకు,మాజీ ప్రభుత్వ విప్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ,డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ వివాహ మహోత్సవ వేడుకలలో నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో , బాల సుగుణ ఫౌండేషన్ చైర్మన్ యేలుగల కుమారస్వామి, టిఆర్ఎస్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్, పంతం కృష్ణ, బబ్బూరి మల్లేశం, గాండ్ల సంపత్, మాడిశెట్టి హెమెందర్, గాండ్ల వెంకట్ సాయి, గాండ్ల శంకర్, ఏలుగల పాండు, గాండ్ల రాజు, గాండ్ల లక్ష్మణ్, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన భిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలం కోలనుపాక త్రిబుల్ ఆర్ గార్డెన్ లో రాఘవాపురం మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్ కూతురి వివాహ వేడుకలకి మాజీ ఎమ్మెల్యేలు బూడిద భిక్షమయ్య గౌడ్, డాక్టర్ కుడుదుల నగేష్, గొంగిడి సునీత,డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆదివారం హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేష్ గౌడ్, రచ్చ రామ్‌నరసయ్య, కందుల శంకర్,ఆరె రాములు, ఆరె పాండు, ఎండి గోరిమియా టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కృష్ణాజలాలకు ప్రత్యేకపూజలు చేసిన ఉషయ్యగౌడ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండల బ్రాహ్మణవెల్లెంల గ్రామ ఉదయ సముద్రం ప్రాజెక్టు నుండి కొండపాకగూడెం గ్రామ చెరువులోకి వస్తున్న కృష్ణాజలాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్యగౌడ్ హారతి ఇచ్చి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుగుడు మహాలింగం, యాదయ్య, దాసరి శివ, శివరాజు, కొండపాకగూడెం గ్రామ రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యోగాసన పోటీలో విజేతలకు అభినందనలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ యోగ ప్రచార సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి యోగాసన పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలలో మిర్యాలగూడ యోగా క్లబ్ సాధకులు గుడిపాటి కోటయ్య, కంచర్ల శ్రీనివాసరెడ్డి, బీరవెల్లి సతీష్ రెడ్డి, యన్. దుర్గాప్రసాద్, ఎం అంజిరెడ్డిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. బహుమతులు పొందిన యోగసాధకులను గురూజీలు అభినందించారు. ఈ సందర్భంగా యోగా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చీదళ్ల వెంకటేశ్వర్లు, కోలా సైదులు గురూజీలు మాట్లాడుతూ నిత్యం యోగా సాధన చేయడం వల్ల ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్యమే ఈరోజు మనిషికి నిజమైన ఐశ్వర్యమని ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని ఈ యోగాను అంతర్జాతీయ స్థాయిలో నిలుపుతూ అందరికీ మిర్యాలగూడ క్లబ్ ఆదర్శంగా ఉండే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు పైడిమర్రి సురేష్, కర్నాటి శేఖర్, ఆలంపల్లి శ్రీనివాస్, బొగ్గరపు శ్రీనివాస్, దోమలపల్లి నాగయ్య, పోలిశెట్టి లక్ష్మయ్య, రాచయ్య, శంకర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతో విద్యార్థులకు మెరుగైన విజ్ఞానం

నవతెలంగాణ-ఆలేరు టౌను

టాలెంట్ టెస్ట్ పోటీ పరీక్షలతో విద్యార్థులకు మెరుగైన విజ్ఞానం అందుతుందని, కాంగ్రెస్ ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ గౌడ్ అన్నారు. భజరంగ్ యూత్ వారి ఆధ్వర్యంలో గత వారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్,చెస్, క్యారమ్ విజేతలకు ఎస్ ఆర్ కళాశాలలో బహుమతి ప్రదానోత్సవం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ తరిగొప్పుల రమేష్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు విద్యపై పట్టు సాధించాలన్నారు.టాలెంట్ టెస్ట్ లో మొదటి బహుమతి ఎం అక్షిత, ఏకశిల పబ్లిక్ స్కూల్,రెండవ బహుమతి వగ్గు సుశాంత్ ప్రగతి హై స్కూల్,తృతీయ బహుమతి ఏ ఆర్యన్ ఏకశిల పబ్లిక్ స్కూల్ ఇతర క్రీడలలో విజేతలకు బహుమతులు అందజేశారు.



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో వ్యవసాయ క్షేత్రాల వద్ద ట్రాన్స్ఫార్మర్లు వరుసగా దొంగతనాలకు గురవుతున్నాయని, అందుకు విద్యుత్ శాఖ , పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకొని, దొంగతనాలు జరగకుండా చూడాలని, పట్టణానికి చెందిన రైతులు ఆలేటి రంగన్న ,గాండ్ల రమేష్ ఆదివారం తెలిపారు. ఇటీవల వ్యవసాయ క్షేత్రాల వద్ద , గురువారం రాత్రి25 కే.వి ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి దొంగలు కాపర్ ఎత్తుకు వెళ్ళిన సంఘటనతో మూగజీవాలు ఆవులు, పశువులకుతాగునీరు దొరకకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రెండు వారాల క్రితం రామసముద్రం ఫీడర్ పై బైపాస్ రోడ్డుకి ఆనుకొని ఉన్న గాండ్ల చంద్రయ్య, ఘనగాని మల్లేశం వ్యవసాయ క్షేత్రం క్షేత్రం వద్ద సైతం ఇదేవిధంగా ట్రాన్స్ఫార్మర్ను పగలగొట్టి దొంగలు కాపర్ వైర్ ఎత్తుకెళ్లారని పేర్కొన్నారు. ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి కాపర్ ఎత్తుకెళ్లడంతో రైతులకు పంట పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయని , పశువులకు నీళ్లు తాపేందుకు ఇబ్బందిగా మారిందని రైతులు వాపోతున్నారు. మండల విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లుకు , స్థానిక ఎస్సై రజనీకారకు ఫిర్యాదు చేశామన్నారు. తిరిగి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని,పోలీసులు గస్తీ ముమ్మారం చేయాలని , దొంగలను పట్టుకోవాలని స్థానిక రైతులు ఆలేటి రంగన్న, గాండ్ల రమేష్,ఇతర రైతులు కోరుతున్నారు.

ప్రజల సంపదను కాపాడే బాధ్యత ప్రభుత్వాలది

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజల విలువైన సంపదలను కాపాడే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్ అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆదివారం పార్టీ గ్రామస్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని మాజీ సర్పంచ్ మామిడాల సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల విలువైన అటవీ కనిజ సంపాదనని బడా కార్పొరేట్ సంస్థలకు, సామ్రాజ్యవాదులకు దోచిపెట్టడం కోసమే ఆదివాసులను, మావోయిస్టులను క్రూరమైన ఆపరేషన్ కధర్ పేరుతో ఎన్కౌంటర్లు చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతున్నమని చెప్పారు. ఈ సమావేశంలో ఇక్కిరి సహదేవ్, పద్మా సుదర్శన్ , గడ్డం నాగరాజు, మామిడాల బాల మల్లేష్ , పైసా రామదాస్ , ఐలయ్య, ప్రవీణ్ ,మధు , సోములు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివితేనే భవిష్యత్తు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రతి విద్యార్థీ ఇష్టంగా కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి స్వప్న అన్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో నిర్వహించిన 37వ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయి పాఠశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, ఎంఈఓ తరి రాములు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేపటి దేశ భవిష్యత్తు నేటి విద్యార్థులేనని ,విద్యార్థులు లక్ష్యం కోసం శ్రమించాలని, వారు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలంటే పాఠశాల స్థాయి నుంచే తమ ఆలోచనలకు పదును పెట్టి చదువుపై దృష్టి సారించి మంచి మార్కులు సాధించి భవిష్యత్తు లక్ష్యం కోసం కృషి చేయాలని అన్నారు. ఆ తరువాత పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో చక్కని అలవాట్లను అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకు కృషి చేయాలని కోరారు. ఎంఈఓ తరి రాములు మాట్లాడుతూ ఈ పాఠశాల రాష్ట్రంలోనే పేరు పొందిన పాఠశాలని దశాబ్దాల కాలంగా రాష్ట్ర ముఖ్యమంత్రుల చేత ఎన్నో అవార్డులు పొందిన పాఠశాల అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఆ తరువాత ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రాందాస్, పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నల్లగొండలో షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్

నవతెలంగాణ-క్లాక్ టవర్

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎన్జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన నాలుగవ సౌత్ జోన్ షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్ 2025 క్రీడలు నిర్వహించి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా ఫెడరేషన్ సెక్రెటరీ తోమరు మాట్లాడారు. క్రీడలు ఎంతో ఇస్తాయని మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని స్నేహభావం పెంపొందిస్తుందని, మరి ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. ఈ క్రీడల్లో మొదటి బహుమతి గోవా, రాష్ట్రం, ద్వితీయ బహుమతి ఆంధ్ర ప్రదేశ్ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసు, నాగేందర్ రజిత, నలగొండ షఉటింగ్ బాల్ అసోసియేషన్ రామ్ రెడ్డి ఐలయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సూర్యాపేటకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి రాక

నవ తెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తరువాత మొదటిసారి సూర్యాపేటకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రానున్నట్లు జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాన్ వెస్లీ సూర్యాపేటకు సోమవారం ఉదయం 10 గంటలకు చేరుకుంటారని పేర్కొన్నారు. అనంతరం కుడకుడ రోడ్డులోని బాలాజీ రైస్ మిల్లు దగ్గర స్వాగతం పలికి సూర్యాపేట పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ప్రసంగిస్తారని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ, జిల్లా విస్తృస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కొండమల్లెపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో 2000-01 సంవత్సర కాలంలో పదవ తరగతి చదువుకున్నటువంటి చిన్ననాటి 60 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని కెఆర్ కె ఫంక్షన్ హాల్‌లో ఒకే చోట కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పినటువంటి ఉపాధ్యాయులను జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, చంద్రమౌళి, చక్రధర్, రామకృష్ణ, యాదయ్య, ఆంజనేయులు, శ్రీను, వెంకటబాబు, 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.